SLS

23-11-77

బెంగాల్ ల్యాంపు
మీ గృహమును ప్రకాశవంతంచేయును
బెంగాల్
ల్యాంపు
ఫ్లూరసెంట్ ట్యూబులు
కె.ఎస్.ఎ. కార్పోరేషన్. విజయవాడ -10
జి.ఎ.పరశురామ్&కో లకడికాపూల్, హైదరాబాద్-4.A.P

VISALAANDHRA Phone No. 76301 Regd No H/VJ47

విశాలాంధ్ర

702247

మీ అందమైన అభిరుచికి ప్రతీక ఉమా బంగారు కవరింగు నగల ఎన్నిక
UMA

సంపుటి 27 సంచిక 196 | విజయవాడ 22—11—1977 మంగళవారం | 4 పేజీలు 30 పైసలు

కోస్తాలో తుపాను బీభత్సం

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వేలాదిమంది మృతి: లక్షలాది నిరాశ్రయులు

విజయవాడ, నవంబరు 21

శనివారం సాయంత్రం నుంచి అర్థరాత్రి వరకూ ఆంధ్ర దక్షిణ కోస్తా జిల్లాలను అల్లకల్లోలం గావించిన తుపాను ఉపద్రవంలో వేలాదిమంది మరణించినట్లు వందల కోట్ల రూపాయల విలువగల ఆస్తులు, పంటలు, పశువులకు నష్టం సంభవించినట్లు ఇంతవరకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

తుపాను, పెనుగాలుల ప్రభావంవల్ల ప్రధానంగా ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాల తీర ప్రాంతం తీవ్రాతి తీవ్ర నష్టానికి గురైంది. కృష్ణాజిల్లా బందరు, దివి తాలూకాలు, గుంటూరుజిల్లా రేపల్లే, బాపట్ల, తెనాలి తాలూకాలు, ప్రకాశంజిల్లా చీరాల తాలూకాలలో గ్రామాలకు గ్రామాలే సముద్రపు ఉప్పెనకు గురైనాయి. ఇంకా దివి, రేపల్లె తాలూకాలతో సంబంధాలు ఏర్పడనందున ఈ తాలూకాలలో ధన, ప్రాణ, పశు సంతతికి ఎంత నష్టం సంభవించిందీ తెలియరాలేదు. ఆయితే ఈ రెండు తాలూకాలలో తీవ్ర నష్టం సంభవించినట్లు భయపడుతున్నారు.

నేటి మధ్యాహ్నం 12-30 గంటలకు అందిన అధికార సమాచారం ప్రకారం 1160 మంది ఈ ఘోరకలిలో ప్రాణాలు కోల్పోయారు. గుంటూరు జిల్లాలో 786 మంది, కృష్ణాజిల్లాలో దాదాపు 500 మంది, ప్రకాశంజిల్లా చీరాల తాలూకాలో 38 మంది, నెల్లూరు జిల్లాలో ఒకరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఐదుగురు హతులైనారు. విజయవాడలో గత రెండు రోజులుగా వార్తాపత్రికలు వెలువడలేదు.

ఈ జిల్లాల్లో కొన్ని లక్షల సంఖ్యలో ళ్ళు కూలిపోయాయి. తాటియాకు, రేకులతో నిర్మించిన గృహాలలో నష్టానికి గురికాకుండా వున్నదంటూ ఏదీ లేదని వార్తలు అందుతున్నాయి.

ఈ తుపాను బీభత్సం వల్ల గత మూడు రోజులుగా కమ్యూనికేషన్‌లకు పూర్తి అంతరాయం ఏర్పడింది. ప్రధాన పట్టణాలలో ఇంకా విద్యుత్ టెలిఫోన్ సరఫరా పూర్తిగా పునరుద్ధరణ కాలేదు. బందరు పట్టణం, పరిసర గ్రామాల్లో మంచినీటి కటకట ఏర్పడింది.

గత రెండు రోజులుగా ఎక్కడి కక్కడ నిలిచిపోయిన రైళ్ళను తిరిగి నడపడానికి ప్రయత్నిస్తున్నారు. వివిధ స్టేషన్‌లలో నిలిచిపోయిన రైళ్ళలోని ప్రయాణీకుల నిమిత్తం ఈ రోజు సాయంత్రం రైల్వే అధికారులు రెండు ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్-మద్రాసు మధ్య ఈ సాయంత్రం రైలు ప్రయాణం పున: ప్రారంభిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు.

చెట్లు రోడ్లకు అడ్డంగా కూలిపోయి రోడ్డు రవాణా స్తంభించి పోయింది. ప్రధాన మార్గాలలో ఈ ఉదయం నుండి ఆర్. టి. సి. బస్సులునడపటాన్ని పునరుద్ధరించింది.

గత రెండురోజులుగా ఆకాశవాణి విజయవాడ "ఎ" కేంద్రం పనిచేయటం లేదు. వార్తాప్రసారాలను, ఇతర ప్రధాన కార్యక్రమాలను "బి" కేంద్రం నుంచి ప్రసారం చేస్తున్నారు. "ఎ" కేంద్రం నుంచి ప్రసారంపునరుద్ధరణకు రేడియో ఇంజనీర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారు.

నిన్న సాయంత్రం బలహీనమై పోయిన వాయుగుండం భద్రాచలం చేరుకున్నది. ఫలితంగా కొత్తగూడెం, దానిచుట్టుపట్లగల ప్రాంతాలలో 20 సె. మీ. వర్షం కురిసింది.

సముద్ర అలల ప్రవాహంవల్ల పట్నంలోనికి సముద్రపు నీరు ప్రవేశించింది. జిల్లాలో వరదకు గురైన ప్రాంతాలలో ఆహార పొట్లాలను నాలుగు హెలికాప్టర్ల ద్వారా జారవిడిచారు.

తుపాన్ దెబ్బకు పూరిగుడిసెలన్నీ నేలమట్టమైనందున లక్షలాది మంది నిర్వాసితులయ్యారని గుంటూరుజిల్లా కలెక్టరు తెలియజేశారు.

సహాయ కార్యక్రమాలపై అక్కడ కక్కడే నిర్ణయాలు తీసుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఈ జిల్లాలకు నలుగు సీనియర్ అధికారులను పంపింది. తూర్పుగోదావరి జిల్లాకుశ్రీ ఎం. ఆర్. పాయ్' కృష్ణాజిల్లాకు శ్రీ కె. సుబ్రహ్మణ్యం, గుంటూరుకుశ్రీశ్రావణకుమార్ పశ్చిమ గోదావరి జిల్లాకు శ్రీ దిల్ షుక్ రామ్‌లనుపంపింది.

కోస్తా జిల్లాలలో నేడు మేఘాలు లేకుండా పోయి ఆకాశం స్పష్టంగా వుంది.

గోదావరి సెంట్రల్ డెల్టా లో 70 శాతంవరికోతలు అయిపోయాయని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు. మిగిలిన పంటకు జరిగిన నష్టాలు అంచనా వేయవలసి వుందన్నారు.

అమలాపురం మొదలు కాకినాడ వరకు గల రోడ్డు దెబ్బతిన్నది. మొన్న తూర్పు గోదావరి జిల్లాలో 20 సెం. మీ. వర్షం కురిసింది. శనివారం నుండి బస్సులు, రైళ్ళరాకపోకలు బాగా దెబ్బతిన్నాయి.

ముఖ్యమంత్రి హామీ

తుపాను బాధితులకు సహాయపడడంలో డబ్బు కేటాయింపు సమస్యగా వుండబోదని ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు నిన్న యిక్కడ ఢిల్లీ నుండి తిరిగి రాగానే అన్నారు. తుపాను రాష్ట్రానికి పెద్ద నష్టం తెచ్చిపెట్టిందని అన్నారు. ఈ సంవత్సరం ఎంతో పంట పండగలదని ఆశించాం. కాని మరొకటి జరిగిందని అన్నారు. తుపాను బాధితుల సహాయానికి ఎంత డబ్బు అవసరమైతే అంత ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వు లిచ్చామన్నారు. జిల్లాలలోని మంత్రులు తమ సహాయ కార్యక్రమాలను సమన్వయం చేసుకోవాలని తెలిపామన్నారు.

ఎక్స్‌గ్రేషియా

చనిపోయిన కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రు. 1000 చొప్పున, యిళ్ళు కూలిపోయిన వారికి రు. 150 చొప్పున ఎక్స్‌గ్రేషియాను ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఒక అవ్రో విమానాన్ని, ఒక డకోటా విమానాన్ని, నాలుగు హెలికాప్టర్లను రాష్ట్ర ప్రభుత్వ సహాయార్థం భారత వైమానికదళం అందజేసిందని ముఖ్యమంత్రి అన్నారు.

వైద్య సహాయం నిమిత్తం స్థానిక డాక్టర్లు సహకరించడం జరుగుతుందనీ, యింకా అవసరమైతే హైదరాబాదునుండి పంపిస్తామని ఆయన అన్నారు.

శ్రీ చరణ్‌సింగ్ హామీ

తుపానువల్ల నష్టపోయిన రాష్ట్రానికి కేంద్ర సహాయం అందజేస్తామని కేంద్ర హోంమంత్రి చరణ్‌సింగ్ నిన్న హైద్రాబాద్‌లో పత్రికల వారితో అన్నారు.

గుంటూరులో లక్షమందికిపైగా నిరాశ్రయులు

గుంటూరు, నవంబరు 21

19 వ తేదీన సంభవించిన పెను తుపాను వల్ల ఒక్క గుంటూరుపట్టణం లోనే లక్షమందికి పైగా ప్రజలు గృహాలు కోల్పోయి నిరాశ్రయులయ్యారు.

పెనుతుపానుతోబాటుగా గుంటూరు పట్టణంలో ఎడతెరిపిలేకుండా 8 గంటల పాటు వర్షంపడింది. పట్టణంలో 40 సెంటీ మీటర్లవర్షం పడినట్లు రికార్డుఅయింది. గంటకు 100 కిలో మీటర్ల వేగానికి మించి పెనుగాలులు వీచాయి.

తుపానులో సర్వస్వం కోల్పోయిన 80 సంవత్సరాల వృద్ధుడొకరు, తనజీవిత కాలంలో ఇంతటి పెనుతుపానును ఎన్నడూ చూడలేదని విలపించాడు.

పట్టణంలోని వీధులన్నీ పడిపోయిన చెట్లు, చెట్ల కొమ్మలతోనూ, లేచిపోయిన ఇళ్ళ పై కప్పులతోనూ నిండి వున్నాయి. రామిరెడ్డిపేట, ఇందిరానగర్, పాత గుంటూరు, కోబల్ పేట, చుట్టుగుంట వంటి పల్లపు ప్రాంతాల ప్రజలు భారీగా నష్టపోయారు. ఈ ప్రాంతాల లోని ప్రజలు పడిపోయిన ఇళ్ళశిధిలాల నుంచి మృత దేహాలను వెలికితీయటం కనిపించింది, మరణించినవారిలో ఎక్కువ మంది వృద్ధులు లేక బాలలు.

అన్ని పాఠశాలలు, కళాశాలల్లో సహాయ శిబిరాలను నెలకొల్పుతున్నట్లు, నిరాశ్రయులైన వారికి ఆహార పొట్లాలను సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఆర్. కమలనాథన్ తెలియజేశారు.

ఒక్క గుంటూరు పట్టణంలోనే కోట్లాది రూపాయల నష్టం సంభవించినట్లు భయపడుతున్నారు. గుంటూరు మార్కెట్ యార్డుకు, ఆహార కార్పొరేషన్ గోడౌన్‌కు భారీ నష్టం సంభవించినట్లు తెలుస్తున్నది.

కాకాని, రాడేపల్లి మధ్య బాగా దెబ్బతిన్న జాతీయ రహదారికి రోడ్లు, భవనాలశాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆయన సిబ్బంది మరమ్మత్తుకార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

పట్టణంలో విద్యుత్, నీటి సరఫరాలు పూర్తిగా నిలిచిపోయాయి. రోడ్డు వాహనాల, రైళ్ళ రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడ్డాయి.

టెలిఫోన్ ఎక్స్ఛేంజి, డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసులు జనరేటర్ల సహాయంతో నిర్వహిస్తున్నారు. పట్టణంలో 3 వేలకు పైగా టెలిఫోన్‌లు పనిచేయకుండా పోయాయని టెలిఫోన్ అధికారులు తెలిపారు.

కృష్ణాజిల్లా సముద్రతీర గ్రామాలలో ఐదు వేలమంది దుర్మరణం

విజయవాడ, నవంబరు 21

ప్రచండవేగంతో వీచిన పెనుతుపానువల్ల ఉవ్వెత్తున లేచిన కడలి కెరటాలు కృష్ణాజిల్లాలోని సముద్ర తీరగ్రామాలను చుట్టుముట్టడంతో దాదాపు ఐదు వేలమంది మృత్యువాతబడినట్లు ప్రాథమిక సమాచారం తెలుపుతున్నది.

ముఖ్యమంత్రి పర్యటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, నవంబరు 21

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేటి ఉదయం హెలికాప్టర్‌పై తుపానుకు గురైన ప్రాంతాలను పరిశీలించారు.

శ్రీ వెంగళరావు, రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి, రాష్ట్రఉన్నతాధికారులు హైద్రాబాద్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల మీదగా గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు.

ముఖ్యమంత్రితోపాటు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి, పోలీస్ ఇనస్పెక్టర్ జనరల్ శ్రీ రామచంద్రారెడ్డి రెవిన్యూ శాఖ కార్యదర్శి శ్రీ చంద్రశేఖర్, భూమిశిస్తు కమిషనర్ శ్రీయం. ఆర్. పాయి, ప్రభుత్వ సహాయ కార్యదర్శి శ్రీ జి. పి. రావు, సబ్ ఏరియా కమాండెంట్ బ్రిగేడియర్ సాధులు వచ్చారు.

రోడ్డు, భవనాల మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు, కృష్ణా, పశ్చిమ గోదావరిజిల్లాల కలెక్టర్లు, కృష్ణా యస్ పి. కృష్ణా జిల్లాలో సహాయ కార్యక్రమాలను సమన్వయం చేయటకు వచ్చిన ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ సుబ్రహ్మణ్యంతో తక్షణ సహాయ కార్యక్రమాల గూర్చి చర్చించారు.

మచిలీపట్నం, అవనిగడ్డలలో తుపాను బీభత్సాన్ని స్వయంగా అనుభవించిన వారు అందజేసిన సమాచారం ప్రకారం శనివారం రాత్రి ఐదు అడుగుల పైగా ఎత్తు వున్న పెద్ద అలతీర గ్రామాల్లో ప్రవేశించి అనూహ్యమైన రీతిలో ప్రాణ నష్టాన్ని కలుగజేసి తిరిగి కడలి గర్భంలో కలసిపోయింది.

మచిలీపట్నం ప్రక్కనగల రంగనాయకమ్మపేట, చిన్నాపురం, కూనగాజుపేట, ఇసుకపల్లి, మరియమ్మపల్లి తదితర గ్రామాలలో నాలుగు వందల మంది మరణించారని జిల్లా కలెక్టర్ ప్రకటించారు. తమ స్వగ్రామమైన భావదేవరపల్లిలో ఐదు వందల మంది మరణించారని విద్యాశాఖమంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు ప్రకటించారు.

సముద్ర అల తాటిచెట్టు ఎత్తున కొన్ని గ్రామాలలోకి ప్రవేశించినట్లు తెలుస్తున్నది. 20 గ్రామాలు యీ ఉప్పెన తాకిడికి గురయ్యాయి. దాదాపు నాలుగువేలమంది యీ గ్రామాలలో మరణించినట్లు ప్రాథమిక అనధికార సమాచారం తెలుపుతున్నది.

శనివారం రాత్రి తుపానువల్ల అపారమైననష్టం సంభవించింది, మచిలీపట్నంలోకి ఉప్పెననీరు ప్రవేశించింది, అంతా ఉప్పుమయమయింది, బందరు కోటవద్ద లంగరు వేయబడిన 125 మోటారు బోట్లు, వంద నాటుపడవలు ఉప్పెన నీటిపై ప్రయాణించి రెండు, మూడు కిలోమీటర్ల దూరానికి విసిరి వేయబడ్డాయి. ఈ బోట్లు రోడ్లు, కాలువలు, పాకలమీదగా ప్రయాణించి నేలపైకి విసరివేయబడ్డాయి. బందరులో పెక్కు యిళ్ళు కూలిపోయాయి. చుట్టు ప్రక్కల గ్రామాలనుండి నాలుగైదు వేల మంది ప్రజలు నిన్న బందరు చేరుకున్నారు. బందరులోనే వున్న జిల్లా కలెక్టరు శ్రీ సి. యస్. రావు, యస్. పి. శ్రీ యస్. వీరనారాయణ రెడ్డి నిన్న ఉదయం 9 గంటల నుండి ఆహార సరఫరా ఏర్పాట్లు చేశారు.

ఉప్పెనరావటంతో అన్నిప్రాంతాల మంచి నీటి బావులు ఉప్పునీటి మయమయ్యాయి. బందరు చుట్టు ప్రక్కల గ్రామాలలో మంచినీటి సమస్య ఏర్పడింది. బందరులోవిద్యుత్ సరఫరాలేదు. ఇతర ప్రాంతాలనుండి విద్యుత్ జనరేటర్లను బందరు పంపటానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

మృతదేహాలను బంధువులు గుర్తించితే అక్కడి కక్కడే వారికి అప్పగిస్తున్నారు. గుర్తు తెలియని మృతదేహాలను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలిస్తున్నారు. వందలాది పశువులు మరణించాయి.

ఒకేఒక గ్రామంలో 500 మంది మృతి

దివి తాలూకా భావదేవరపల్లి గ్రామంలో 500 మంది మరణించారు ఒక్కొయింటిలో 40మృతదేహాలు,మరో యింటిలో 55 మృతదేహాలు కన్పించాయి.

ఘోర విపత్తు

ఆంధ్రప్రదేశ్‌కు ఇటీవలి చరిత్రలో ఎన్నడూ లేనంత ఘోర విపత్తు సంభవించింది. 19వ తేదీ సాయంత్రం 2-15 గంటలకు ఆంధ్ర కోస్తా మీద వందమైళ్ళ వేగంతో 40 మైళ్ళ నిడివితో భయంకరమైన తుపాను విరుచుకుపడింది. సముద్రపు అలలు తీరప్రాంత గ్రామాలను ఎన్నిటినో ముంచి వేశాయి. గుంటూరు, తెనాలి, చీరాల, బాపట్ల, విజయవాడ మున్నగు అనేక పట్టణాలు, వందలకొలదీ గ్రామాలు మాటలలో వర్ణించడానికి వీలులేనంత ప్రళయతాండవానికి గురి అయ్యాయి.

సముద్రతీర గ్రామాలలో ఎని వేలమంది ఉప్పెనలో చనిపోయారో, పట్టణాలలో ఎన్ని వందలమంది ఇళ్ళుకూలి, చెట్లుకూలి మరణించారో చెప్పలేం. పశువులు ఇంకెన్ని వేల సంఖ్యలో మరణించాయో తెలియదు ఆస్తి నష్టం, పంటల నష్టం అంచనా వేయడానికే వీలులేదు. లక్షలకొలది ఎకరాలలో పంటలు సర్వనాశనం అయిపోయాయి. నష్టం అనేక వందల కోట్ల మీదే ఉంటుంది.

రైలు, మోటారు సర్వీసులు, టెలిఫోను, విద్యుచ్ఛక్తి నీటిసరఫరాలు ఆగిపోయాయి. ప్రజాజీవితం స్తంభించిపోయింది. అనేక సముద్రతీర గ్రామాలు శ్మశాన వాటికలను పోలి ఉన్నాయి.

అర్థశతాబ్ది కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇంతటి మహాప్రళయం ఎరుగరు. బందరు ఉప్పెన 1864 లో వచ్చింది. మళ్ళీ దాదాపు వంద సంవత్సరాలకు అంతటి ఘోర విపత్తును ఇది పోలి ఉందని అంటున్నారు.

ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వార్తలు పూర్తిగా అందక పోవడంవల్ల ఇప్పుడప్పుడే ఏమీ తెలియదు.

ఇప్పుడిక తక్షణం జరుగవలసింది సహాయ కార్యక్రమాలు, స్వయం సహాయ కార్యక్రమాలు అందుచే ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికపై పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలి. సైన్యాన్ని కదిలించి రంగంలో దింపాలి. ఆహారం, నీరు, మందులు హుటాహుటీని వీలైన అన్ని మార్గాల ద్వారా తుపాను బాధిత ప్రాంతాలవారికి అందజేయాలి. మంచినీరు లేక, ముంపునీరుపోక అంటువ్యాధులు ప్రబలే సూచన లున్నాయి. అందుచే పెద్ద ఎత్తున అంటువ్యాధి నిరోధక చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఏర్పడిన ఈ అసాధారణ పరిస్థితిలో కేంద్రం తక్షణ సహాయం పెద్ద యెత్తున అందించాలి. ఎక్కడి కక్కడి ప్రజలు, ప్రజాసంస్థలు రాజకీయ పక్షాలు కదిలి సహాయ కార్యక్రమాలకు తోడ్పడాలి.

యుద్ధప్రాతిపదికపై సహాయక చర్యలు

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి విజ్ఞప్తి

హైద్రాబాద్, నవంబరు 21

మొన్నటి తుపాను బీభత్సానికి గురైన కోస్తా జిల్లాలలో యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలను చేపట్టాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తుపానుకు గురై వేలాదిమంది మరణించటంపట్ల ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి తరఫున ఆయన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ధాన్యాగారంగా పేరుబడిన కోస్తా జిల్లాలలో ఇటీవలి దశాబ్దాలలో ఎన్నడూ జరగనంతటి జననష్టం,పంటలు, ఆస్తులకు యితరత్రా ఏర్పడిన భారీ నష్టాలకు ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

తుపానుకు గురైన ప్రాంతాలలో సహాయక చర్యలలో పాల్గొనాలని పార్టీ యూనిట్లను, కార్యకర్తలను ఆయన ఆదేశించారు.

పాఠకులకు మనవి

తుపాను బీభత్సం కారణంగా 19 వ తేదీ మధ్యాహ్నం నుంచి మా కార్యాలయానికి విద్యుత్ సరఫరా లేనందున 20, 21 తేదీల సంచికలు వెలువడలేదు. అనూహ్యమైన పరిస్థితివల్ల ఏర్పడ్డఅవాంతరం వల్ల ఏర్పడ్డ అసౌకర్యానికి మా పాఠకులు, ప్రకటనకర్తలు మాతో పాలు పంచుకుంటారని ఆశిస్తాం. విద్యుత్ సరఫరా ఇంకా పునరుద్ధరణ కానందున "తాత్కాలిక" ఏర్పాట్లతో ఈ రోజు సంచిక నాలుగు పేజీలతో వెలువరిస్తున్నాం సం॥

మన రాజకీయాలు

నూతన రూపాల్లో కొనసాగించే ఎత్తుగడల్లో భాగమే రిక్విజిషన్ నోటీసు ఉపసంహరణకు కాకస్ నిర్ణయం

కాంగ్రెస్‌పార్టీపై తిరిగి సర్వాధిపత్య స్థానం సాధించడానికి శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యక్షనేతృత్వాన కాకస్ మురా తలపెట్టిన రిక్విజిషనిస్టు ప్రయత్నాలు చివరికి తుస్సు మన్నాయి. శ్రీమతి గాంధీ దక్షిణదేశ యాత్ర అల్లకల్లోలాల మధ్య అర్థాంతరంగా ముగిసిన అనంతరం రిక్విజిషనిస్టుల గురువారంలో ఏర్పడిన విస్తరిత, విరుత్సాహ వాతావరణం తొలగించడానికి కొత్త ఎత్తుగడ అవసరమైంది. ఈ విరుత్సాహం తీవ్రత ఏ స్థాయికి చేరుకున్నదో ఒక్క విషయాన్ని బట్టే వ్యక్తమవుతోంది. బయట జనతాపార్టీ గ్రోవర్ కమిషన వల్లనే ముప్పతిప్పలు పడుతున్న కర్నాటక ముఖ్యమంత్రి, ప్రముఖ రిక్విజిషనిస్టు శ్రీ దేవరాజ్ అర్స్ తన పార్టీలోని పి. సి. సి. ప్రత్యర్థి వర్గాన్ని సైతం త్రోసి రాజని శ్రీమతి గాంధీని రాష్ట్రంలో పర్యటనకు ఆహ్వానించి పట్టుబట్టి రప్పించాడు. అంతకు ముందు తమిళనాడు పర్యటన సందర్భంగా జరిగిన దుర్ఘటనను లెక్క చేయక తన ఆశ్రిత ముఖ్యుణ్ని ఆదుకొనేందుకు ఆమె పర్యటన కొనసాగించేందుకే నిర్ణయించుకొంది. కాగా యిదీ ప్రతికూల ఫలితాలకే దారితీసింది గుల్బర్గాలోనూ, మరోచోట శ్రీమతి గాంధీ చేసిన తీవ్ర ప్రసంగాలతోనూ, అంతకన్నా తీవ్రమయిన లాఠీ ఛార్జీ బాష్పవాయువు ప్రయోగాలతోను ఈ పర్యటనా తుదకంటా కొనసాగలేదు. బెంగుళూరు, మైసూర్ వంటి ముఖ్య ప్రదేశాలలో కార్యక్రమాలను రద్దు చేసుకోవాల్సివచ్చింది, ఇకముందు పర్యటించాల్సివున్న మరో దక్షిణ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆహ్వానించిన వారే దానిని రద్దు చేసుకోమని కోరడంతో ఆ ముచ్చట కాస్తా కర్ణాటక వెళ్ళేదారిలో జహీరాబాద్‌లో ఒక్క సభకే పరిమితమై పోయింది. శ్రీమతి గాంధీ పర్యటన వ్యవహారం అలా ముగియడం, తనపై ఆరోపణల విచారణకు నియమించుకున్న ఇక్బాల్ కమిషన్ చెల్లదని రాష్ట్ర హైకోర్టు తీర్పు చెప్పడం, ఆ వెంటనే కేంద్రం నియమించిన గ్రోవర్ కమిషన్ ప్రతిపత్తి ఖరారు చేస్తూ తాను పెట్టుకున్న దరఖాస్తును సుప్రీంకోర్టు కొట్టి వేయడంతో దేవరాజ్ అర్స్ పరిస్థితి మరీ అగమ్యగోచరంగా తయారైంది. పార్టీ వెలుపలా, లోపలా వరుసపెట్టగా దెబ్బలు తిన్న అర్స్ ఏదో విధంగా ఊపిరి సలుపుకొనే అవకాశంకై పరుగులాట మొదలెట్టాడు. ఈ క్రమంలో భాగంగానే రిక్విజిషనిస్టు ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలన్నదానికి చొరవ తీసుకొన్నాడు దీని ద్వారా పార్టీ అధిష్ఠాన వర్గంతో తలపడే వైఖరికి స్వస్తి చెప్పి స్వరాష్ట్రంలో పి. సి. సి వర్గంతో రాజీ కుదుర్చుకోవాలన్నది ఆయన అభిమతంగా స్పష్టమవుతున్నది. అందుకే రిక్విజిషనిస్టు ప్రతిపాదనను ఉపసంహరించు కొనేందుకు శ్రీమతి గాంధీ "అనుమతి"ని కోరాడు.

తెరవెడలిన ఇందిర ?

అయితే శ్రీమతి గాంధీ వ్యూహం, ఎత్తుగడలు అర్స్ తక్షణ ప్రయోజనాల కన్నా భిన్నమైనవి దీర్ఘకాలిక లక్ష్యాలతో కూడుకొన్నవి కావు. ఆయన అభ్యర్థనకు వెంటనే "ఆమోదం" లభించలేదు పైగా ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రలో అసంతృప్తి వర్గాలతో మంతనాలు కొనసాగించాల్సిందిగా అర్స్‌ను పురమాయించింది. అర్స్ బొంబాయి, హైదరాబాద్‌లలో యిటీవలి 'రాయబారాల' అసలు ఉద్దేశ్యం యిదే. పర్యటనల ద్వారా నిరూపించదలచుకొన్న తమ బలా బలాలను అవి కొనసాగనందువల్ల అన్యధా నిర్ధారించుకొనే ఎత్తుగడలో యిదొక భాగం అర్స్ మంతనాల అనంతరం శ్రీమతి గాంధీని బలపరుస్తూ హైదరాబాద్‌లో మంత్రులు, కాంగ్రెసు నాయకులు కొందరి ప్రకటనలు వెలువడటం యాదాలాపంగా జరిగిన వ్యవహారంగా కొట్టివేయదగింది కాదు కాగా చివరి క్షణంలో ఉధృతం చేయబడిన రిక్విజిషనిస్టు ప్రయత్నాలలో శ్రీమతి గాంధీ పాత్ర ప్రత్యక్షంగానే ద్యోతకమైంది పార్టీ ఐక్యత దృష్ట్యా రిక్విజిషన్ నోటీస్ ఉపసంహరించాలని నిర్ణయించినట్లు వెలువడిన ప్రకటనను శ్రీమతి గాంధీయే స్వయంగా చేయటమూ గమనించదగిన పరిణామం. అలాగే ఢిల్లీలో రిక్విజిషనిస్టుల స్కంధావారం ఈ దశలో కర్నాటక భవన్ నుండి నరాసరి ఆమె యింటికే మారడమూ ఆసక్తిదాయకాంశమే ఏదేమయినా రిక్విజిషనిస్టు ప్రయత్నాలకు, తనకూ సంబంధం లేదని, పార్టీలో ఐక్యతకు, క్రమశిక్షణకూ తానెప్పుడూ కట్టుబడినట్లు యింతకాలం ప్రకటించుకొంటున్న శ్రీమతిగాంధీ ఇక తెర వెడలితే తప్ప లాభం లేదన్న నిర్ణయానికి రావడమే కాకస్ ప్రయత్నం పట్ల కాంగ్రెస్ వాదులలో తర తమ స్థాయిల్లో పెరిగిన ఏహ్యభావానికి, నిరసనకూ, అలాగే ఆముఠా అంతకంతకూ వంటరియై పోతున్న స్థితికి నిదర్శనం సాఠే వంటి అర్ధరథులూ, తారకేశ్వరి సిన్హా వంటి అతిరథులూ కమలాపతి త్రిపాఠి లాంటి ఐక్యతావాద మహారధులను తప్పించి యిక తానే స్వయంగా చక్రధారియై ముందుకు రావడం రిక్విజిషనిస్టులు కోల్పోతున్న మనోనిబ్బరాన్ని తిరిగి దిటవుచడానికేనన్నది స్పష్టం రిక్విజిషన్ నోటీసు ఉపసంహరణ అన్నది తాత్కాలికమేనని గురువారంనాడు శ్రీమతి గాంధీ మరొక్క చెప్పడం ఒక విషయాన్ని వ్యక్తంచేస్తుంది. దీనిపై పట్టుబట్టకపోవడం అంటే అసలు ఆ నోటీసు ఏ ఉద్దేశ్యాలకైతే వినియోగింపబడిందో ఆ దిశగా కొత్తరూపంలో ప్రయత్నాలు తర్వాత కొనసాగవన్న హామీమాత్రం లేదన్నదే పై ప్రకటన సారాంశం.

రాజీసూత్రాల ఆంతర్యం !

తాజాగా వచ్చిన వార్తలనుబట్టి రిక్విజిషన్ నోటీసును ఉపసంహరించే అధికారం దాని సంధానకుడు పండిత త్రిపాఠి కిప్పించబడిందట. అయితే అర్ధరాత్రి అనంతరం విన్న ఈ నిర్ణయానికి రావడానికిముందు రిక్విజిషనిస్టులు పెట్టిన షరతులు చూస్తే వారి భవిష్యత్ కార్యాచరణ స్ఫూర్తిగా ద్యోతకమవుతోంది. ఈ "నవాంశ" రాజీ సూత్రంగా వారు పేర్కొంటున్న షరతుల్లో కొట్టొచ్చినట్లు కన్పడేవి కొన్ని వున్నాయి. కాంగ్రెసు కార్యవర్గం, పార్లమెంటరీ బోర్డు ఏ. ఐ. సి. సి. బాధ్యుల పునర్వ్యవస్థీకరణ కోరిన చోట్ల పి. సి. సి లకు ఎన్నికలు వరిగా సరసరి కాగా శాసనసభ ఎన్నికలు జరుగనున్న ప్రదేశ్ ఎన్నికలు సంస్థాగత, లోక్‌సభ ఎన్నికల అనంతరం తీసుకున్న క్రమశిక్షణా చర్యల రద్దు అన్నవి కీలకంగావున్నాయి. అంటే బన్సీలాల్ వంటి కాకస్ ముఖ్యులపై తీసుకొన్న చర్యలను ఉపసంహరించాలన్నది కూడా ఒక షరతు అన్నది స్పష్టమే పి. సి. సి. అధ్యక్షుని ఎంపికపై అధిష్ఠాన వర్గంపై అసంతృప్తి వర్గం ఆందోళన చేస్తున్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో తమ వైపునుండి సాగుతున్న ప్రయత్నాలను కొనసాగించే అనుమతిని అంగీకరించాలన్నది మరోషరతు. అయితే నోటీసు ఉపసంహరించు కొన్న దరిమిలా ఈ వ్యవహారాలను వై. బి. చవాన్ వసంతదాదా పాటిల్ ప్రభృతుల పరిష్కారంకై వదిలి పెడుతున్నామన్న "ఉదార" వైఖరి జాగ్రత్తకు కాకస్ వ్యతిరేక కాంగ్రెస్ శిబిరంలో చీలికలు తెచ్చేందుకై ఉద్దేశించిన తెలివైన ఎత్తుగడ "నాయకత్రయం" వ్యవస్థ అని ఒకసారి పార్టీ వ్యవహారాల్లో శ్రీమతి గాంధీకి సముచిత ప్రాధాన్యం అని మరోసారి గతంలో అనుసరించిన ఎత్తుగడలనే రిక్విజిషనిస్టులు ప్రాధాన్యమైన యితరేతర రూపాల్లో కొనసాగించబోతున్నారన్నది మాత్రం నిర్వివాదాంశం.

— పి. రా.

రిక్విజిషన్ యత్నాల విరమణ

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 21

రిక్విజిషన్ నోటీసు యత్నాలను విరమించుకున్నట్లు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు శ్రీకమలాపతి త్రిపాఠీ మొన్న ఉదయం ప్రకటించారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి స్థానే కాంగ్రెసు అధ్యక్ష పదవికి శ్రీమతి గాంధీని ఎంపిక చేయటానికి ప్రత్యేక ఏ ఐ సి సి సమావేశం ఏర్పాటుకు రిక్విజిషన్ నోటీసు ఉద్దేశించబడింది.

ప్రస్తుత క్లిష్ట దశలో దేశసేవ చేయటమే ప్రధాన లక్ష్యంగా గల మహత్తర కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రయోజనాల దృష్ట్యా రిక్విజిషన్ యత్నాన్ని విరమించుకున్నట్లు శ్రీ త్రిపాఠి తెలిపారు

పరస్పర విశ్వాసం ప్రవేశించడానికీ పార్టీ వ్యవహారాలలో తాము కూడా పాలుపంచుకొంటున్నామన్న విశ్వాసం కాంగ్రెస్ వాదులకు కలిగే విధంగా పార్టీ వ్యవహారాలు నిర్వహింపబడాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో ఐకమత్యం సాధించాలన్న పార్టీ కార్యకర్తల ఆశయాన్ని నెరవేర్చటానికి తాము అన్ని విధాలా కృషి చేయాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దృష్ట్యానే మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మున్న రిక్విజిషన్ పై సంతకాలు చేసినవారు ఉద్దేశించి ప్రసంగిస్తూ రిక్విజిషన్ జారీకి పట్టుపట్టవద్దని కోరాలని అన్నారు

పార్టీ కార్యకర్తలు ఐక్యతను కోరుకుంటున్నారని వారి ఆశయాన్ని సాధించటానికి పరస్పరం కృషి చేసే ఉద్దేశ్యంతో శనివారం రాత్రి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నానని శ్రీ త్రిపాఠి తెలిపారు

పార్టీలో ఇటీవ ఏర్పడిన పరిణామాలు దేశ రాజకీయాల పార్టీ కార్యకర్తల తీవ్ర ఆందోళన కలుగజేశాయని చెప్పారు [illegible] సమస్యలపై [illegible] ఏకాభిప్రాయం [illegible] యాని వారు ఆకాంక్షిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చవలసివుందని ఆయన అన్నారు

ప్రస్తుత క్లిష్టదశలో కాంగ్రెసుపార్టీ చారిత్రక పాత్రను నిర్వహించవలసివుందని శ్రీ త్రిపాఠి తెలిపారు.

జనతాపార్టీ దాడులను, దేశంలోని తీవ్రవాదులు, అభివృద్ధి నిరోధక శక్తులు విసిరిన సవాళ్ళను పార్టీ ఐక్యంగా వున్నప్పుడే ఎదుర్కొనగలదని అన్నారు

రిక్విజిషనిస్టుల ప్రకటన

అంతకు ముందు శ్రీమతి గాంధీ నాయకత్వాన గల రిక్విజిషనిస్టులు శ్రీ త్రిపాఠీని కలుసుకొని రిక్విజిషన్ ప్రయత్నాలను విరమించుకున్నట్లు ప్రకటించాలని కోరారు

గత రాత్రి 1 30 గంటల వరకు వెల్లింగ్టన్ క్రెసెంట్‌లోని శ్రీమతి గాంధీ నివాస గృహంలో చర్చలు జరిపిన అనంతరం వారు ఈ నిర్ణయానికి వచ్చారు

కాంగ్రెసుపార్టీ పనిచేసే, దానికి సంబంధించిన అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషిచేసే బాధ్యతను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకులు శ్రీ వై. బి. చవాన్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్‌కు వదిలివేసామని రిక్విజిషనిస్టుల ప్రతినిధి తెలిపారు.

వారం రోజుల్లో జరుగనున్న కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈసమస్యలను చేపట్ట వచ్చునని వారు తెలిపారు.

పార్టీలో ఐక్యతను పరిరక్షించవలసిన ప్రయోజనం దృష్ట్యా సంస్థాగతమైన సమస్యలను పరిష్కరించే బాధ్యత కాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా తనకు శ్రీ చవాన్‌కే కాక కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డికి కూడా వుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ అన్నారు

ఈ విషయంలో పార్టీనాయకత్వం చేసే కృషిలో పాల్గొనే నిమిత్తం నవంబరు 23 తేదీలోగా తిరిగి ఢిల్లీ రాగలనని బొంబాయి బయలుదేరేముందు ఆయన తెలియ చేశారు

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానం

అధ్యక్ష పదవి నుండి శ్రీ బ్రహ్మానందరెడ్డిని తొలగించడానికి చేసే యత్నాలు పార్టీలో చిచ్చుపెట్టడానికి దారి తీయగలవని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం ఒక తీర్మానంలో తెలియజేసింది

కలకత్తాలో పి. సి. సి కార్యవర్గం నిన్న పి. సి. సి. అధ్యక్షులు శ్రీమతి పూరబి ముఖర్జీ అధ్యక్షతన సమావేశమై పై మేరకు తీర్మానించింది. వ్యక్తికంటే (ఆమె లేదా అతను) పార్టీ తీర్మానం గొప్పదని పేర్కొంది.

26 మంది కార్యవర్గ సభ్యులలో 18 మంది సమావేశానికి హాజరయ్యారు అన్ని స్థాయిలలో పార్టీ ఐక్యతను పరిరక్షించాలని పార్టీ కార్యకర్తలకు తీర్మానం విజ్ఞప్తి చేసింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హర్షం

న్యూఢిల్లీ నవంబరు 21

"పార్టీ ఐక్యత విస్తృత ప్రయోజనాల దృష్ట్యా రిక్విజిషన్ ప్రతిపాదనను విరమించు కొన్నందుకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తమ హర్షం ప్రకటించారు

రిక్విజిషన్ నోటీసును ఉపసంహరించుకున్నట్లు శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రకటించిన వెంటనే శ్రీ రెడ్డి ఒక ప్రకటనలో, కాంగ్రెస్ వాదులంతా తమ విభేదాలను మరిచి పోయి ఈ 'క్లిష్టసమయం'లో పార్టీ వెనుక సమైక్యంగా నిలవాలన్నారు.

తప్పుడు అవగాహనలు ఏమైనా వుంటే తొలగించేందుకు కూ అందరినీ యిముడ్చుకునే భావనతో సహకారంతో సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తాను అని ఆయన అన్నారు

కాంగ్రెస్ వాదులందరిలో విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకుగాను పరమిషి ప్రజాతంత్ర సూత్రాల ప్రాతిపదికపై పార్టీ పనిచేసేందుకు ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే వుంటాను అని ఆయన పునరుద్ఘాటించారు

"తాజా రాజకీయ సవాళ్ళను ఎదుర్కొనే సమయంలో ప్రత్యేకంగా అనేక రాష్ట్రాలలో ఎన్నికలు జరుగునున్న తరుణంలో మరా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవటం అవసరమన్నారు.

శ్రీమతి గాంధీ "మన గౌరవనీయ నాయకుల్లో ఒకరు. ఆమె సహకారం సహజంగానే ఎంతో ప్రాధాన్యత కలిగిస్తుంది" అని ఆయన అన్నారు

దేశంపట్ల గల కాంగ్రెస్ కార్యకర్తల [illegible] వారి కృషిని ఆయన అభినందించారు

సిండికేట్ పునరుద్ధరణకు కమిటీ

ఢిల్లీ పత్రికా గోష్ఠిలో శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 19

దేశమంతటా సిండికేట్‌ను పునరుద్ధరించే విషయంపై స్నేహితుల అభిప్రాయాలను తెలుసుకొనే నిమిత్తం 16 మంది సభ్యులతో తాత్కాలిక జాతీయ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సిండికేట్ నాయకులు శ్రీ ఎస్ కె పాటిల్ నిన్న ప్రకటించారు. ఈ కమిటీ దేశమంతటా పర్యటించి స్నేహితుల అభిప్రాయాలను తెలుసుకోగలదని అన్నారు

డిసెంబరు ద్వితీయార్థంలో బొంబాయిలో జరుగనున్న అఖిల భారత సదస్సు ఈ విషయంపై తుది నిర్ణయం చేయగలదని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో తెలియ చేశారు.

మీ నిర్ణయాన్ని జనతాపార్టీలో చీలికగా పరిగణించవచ్చునా అని విలేకరులు ప్రశ్నించగా మీరా విధంగా భావిస్తే తన కేమి అభ్యంతరం లేదని అన్నారు

జనతాపార్టీలో విలీనమయిన సిండికేట్ పరిస్థితి చాలా హేయమైన స్థితిలో వుందని అనేక రాష్ట్రాల నుండి తనకు పెద్దసంఖ్యలో లేఖలు వెల్లువగా పంపుతున్నారని చెప్పారు సిండికేట్ కార్యకర్తలను పూర్తిగా నిర్లక్ష్యం చేయటం జరుగుతున్నదని ఆయన తెలియజేశారు. జనతా పార్టీలో విలీనం అంటే సిండికేట్ మరణం తప్ప ఆదరణలో జరిగిందేమీ లేదని అన్నారు.

"వివిధ రాష్ట్రాలలోని సిండికేట్‌వాదులు తన సలహాకై ఎదురుచూస్తున్నారని అన్నారు అందుచేతనే తానుగత రెండుమూడు రోజులుగా ఢిల్లీలో 'ఉత్తర భారతదేశానికి చెందిన అనేక మంది స్నేహితులతో సంప్రదింపులు జరిపాను ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాలను కూడా సందర్శించగలనని చెప్పారు.

బొంబాయి నగరానికి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ యూనిట్ వుంది నగర సిండికేట్ యూనిట్ తన ప్రత్యేక ప్రతిపత్తిని కొనసాగించుకొనే షరతుతో జనతాపార్టీలో విలీనం అయింది

ఈ షరతు వున్నప్పటికీ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ చట్ట విరుద్ధంగా [illegible] మహారాష్ట్ర జిల్లాలలో బొంబాయి ఒకటని ప్రకటించారు ఇది జనతాపార్టీ నిబంధనావళికి కూడా విరుద్ధమని శ్రీ పాటిల్ అన్నారు

ఇటువంటిపరిస్థితిని బొంబాయి సిండికేట్ ఎన్నటికీ ఆమోదించదని చెప్పారు

ఇదే సమయంలో జనతాపార్టీ చేసినటువంటి పనులను బొంబాయి సిండికేట్ ఖండించగలదని ఆయన అన్నారు. అంతేకాని అత్యవసర పరిస్థితికి ఆ కాలంలో జరిగిన అత్యాచారాలకు కారకులైన వారు ఇంకా పెత్తనం చెలాయిస్తున్న కాంగ్రెసుతో ఎలాంటి సంబంధాలు పెట్టుకోబోమని అన్నారు కాంగ్రెసు నుండి ఈ శక్తులను క్షాళనం చేసినట్లయితే అప్పుడు కాంగ్రెసుసంస్థ ఒకసంస్థగా వుండటానికి వీలౌతుందని చెప్పారు

దేశంలో ప్రస్తుతం నెలకొని వున్న రాజకీయ పరిస్థితిని అర్థం చేసుకొని, గతంలోవలె కాంగ్రెసును బలమైన జాతీయ సంస్థగా రూపొందించడానికి తోడ్పడాలని సిండికేటు వాదులకు కాంగ్రెసు వాదులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ లేదా జనతా పార్టీల వివాదాలలో తమ సంస్థ తలదూర్చబోదని ఆయన అన్నారు

జనతా పార్టీలో భావసమైక్యత లేదని ఆయన అన్నారు పై స్థాయిలోనే అది వర్ధిల్లుతున్నదని అదికూడా కోటా పద్ధతిలో జరుగుతున్నదని ఆయన అన్నారు

మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో దర్యాప్తుపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ కొన్ని విషయాలను విశ్వాసపూర్వకంగా శ్రీమతిగాంధీకి తాను చెప్పగలనని కొందరుమిత్రులు భావిస్తున్నారన్నారు షా కమిషన్ విచారణ ప్రతి ఒక్కరికీ కనువిప్పు కావాలి కాంగ్రెసుపార్టీని రక్షించటానికి శ్రీమతి గాంధీ కాంగ్రెసుకు దూరంగా వుండటం మంచిదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు కాంగ్రెస్‌పార్టీ నాశనం కారాదని చెప్పారు.

విజయవాడలో యన్. జి. ఓ. ల సభ

విజయవాడ నవంబరు 18

యన్ జి ఓ ల సమస్యలపై యన్ జి ఓ హోంలో నిన్న సభ జరిగింది

పశ్చిమ కృష్ణా యన్. జి. ఓ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొంది వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు.

ఎ.పి.టి యు సి నాయకుడు శ్రీ వెల్లంకి సుబ్బారావు ఆర్ టి సి నాయకుడు శ్రీ వి రామారావు యన్ జి ఓ లకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జిల్లా అసోసియేషన్ కోశాధికారి శ్రీ వి గాంధి ప్రసంగిస్తూ యన్ జి వో లకు జిల్లాస్థాయిలో సంఘాలు చేయాలని కోరారు.

జిల్లా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. శ్రీమన్నారాయణమూర్తి వందన సమర్పణ చేశారు

'మానవునికి మహోన్నతజీవితాన్ని ప్రసాదించిన అక్టోబరు విప్లవం'

పెనుగొండసభలో శ్రీ వంకా, శ్రీ శ్రీకృష్ణల నివాళులు

పెనుగొండ నవంబరు 21

60 సంవత్సరాల కిందం లెనిన్ నాయకత్వాన సోవియట్ రష్యాలో జరిగిన విప్లవం మానవునికి మహోన్నత జీవితాన్ని ప్రసాదించిందని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ శాసనసభ కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ఇక్కడ జరిగిన బహిరంగసభలో నివాళులర్పించారు.

అక్టోబరు విప్లవ 60వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 13న పెనుగొండలో వైభవంగా ప్రదర్శన జరిగింది

ప్రదర్శనకు శ్రీయుతులు జి కృష్ణమూర్తి సూర్యనారాయణ బండారు సింహాచలం జామి అప్పారావు పేరపల్లి సూర్యనారాయణ నాయకత్వం వహించారు

అనంతరం గాంధీచౌక్‌లో శ్రీ భూపతి రాజు సుబ్బరాజు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. తొలుత శ్రీ ఎ సోమేశ్వరరావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు

సభలో శ్రీ వంకా ప్రసంగిస్తూ 60 సంవత్సరాల క్రితం రష్యాలో జరిగిన విప్లవం ప్రపంచ పీడిత ప్రజలకు ఆశాజ్యోతిగా భాసిల్లిందని, ఆ రోజు దాని స్ఫూర్తితో [illegible] సామ్రాజ్యవాద దేశాలలోని ప్రజా పోరాటాలకు ఉత్తేజం కలిగించిందని అన్నారు

రష్యాను [illegible] సామ్రాజ్యవాద దేశాలు బాల ప్రాయంలో వున్న రష్యాను నాశనం చేయటానికి అనేక ప్రయత్నాలు చేశాయి సామ్రాజ్యవాదుల ఆటలు భంగం కాగా ఈనాడు 1 0 కోట్ల మంది ప్రజలు కమ్యూనిస్టు అధికారంలోకి వచ్చారు కమ్యూనిజం ప్రభావానికి కంకణం కట్టుకున్న అమెరికా కూడా ప్రయత్నంలో చావుతప్పి కన్ను లొట్టపోయింది సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఎక్కడ జరిగినా వాటికి పూర్తి అండదండలు ఇచ్చింది సోవియట్ రష్యా కాశ్మీర్ సమస్య పాకిస్తాన్‌తో యుద్ధ సమయాలలో స్నేహ సహకార ఒప్పందంవల్లా భారతదేశానికి నిజమైన మిత్రుడిగా రష్యా మన పక్కన నిలబడితే అమెరికా తన విమానవాహక సప్తమ నౌకాదళంతో పాకిస్తాన్‌కు సహకరించింది

అనేక క్లిష్ట సమయాలలో భారతదేశాన్ని ఆదుకొన్నది సోవియట్ యూనియనే అందు చేతనే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రష్యా భారత సహకార సంధి రద్దుచేస్తానన్న మొరార్జీ దేశాయ్ ఈనాడు భారత రష్యా స్నేహం [illegible] అంటున్నారు భారతదేశ రక్షణకు ఆయుధ సంపత్తి సాంస్కృతిక ఆర్థిక పారిశ్రామిక రంగాలలో ఇతోధిక సహాయం చేసింది మానవునికి మహోన్నత జీవితాన్ని ప్రసాదించిన సోవియట్ రష్యాకు ఆయన నివాళు లర్పించారు

తర్వాత శాసనసభ కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రసంగిస్తూ "సోవియట్ రష్యాలో సంపద సమానంగా చేయడంలో రష్యా పౌరులు ఆకలి దరిద్రం అనే మాటల్ని మర్చిపోయారు పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగ సమస్య పెనుభూతంగా కబళిస్తుంటే రష్యాలో నిరుద్యోగులు అనేవారు లేనే లేరు రష్యాలో జన్మించిన ప్రతి మనిషికి పని హక్కును అక్కడి రాజ్యాంగం కల్పించింది పెట్టుబడిదారీ దేశాల్లో ధరలు నానాటికీ ఆకాశాన్నంటుతూంటే రష్యాలో సరుకుల ధరల పెరుగుదల అనేదే లేదు సరిగదా అక్కడి నిత్యావసర వస్తువుల ధరలు ప్రజల అవసరాలకు అనుగుణంగా నానాటికి తగ్గించ బడుతున్నాయి ఉచిత విద్య వైద్యసౌకర్యం వృద్ధులకు సంతృప్తికరమైన పెన్షన్ మొదలైనవి రష్యా ప్రజలు సంపూర్ణంగా అనుభవిస్తున్న సోషలిస్టు ఫలాలలో కొన్నిమాత్రమేనని అన్నారు

భారతదేశానికి సోవియట్ రష్యా చేస్తున్న సహకారం అపారం ఈజిప్టుపై సామ్రాజ్యవాదులు దాడి చేసినప్పుడు అట్టిమేటమ్ ఇచ్చి ఈజిప్టును రక్షించింది రష్యా ఈనాడు దక్షిణాఫ్రికా రొడీషియా దేశాలలో సామ్రాజ్యవాదులు కపటనాటకం ఆడుతుంటే ఆఫ్రికా ప్రజలకు నిజమైన తుదిగా తన అమూల్య సహకారాన్ని అందజేస్తోంది రష్యా

జాతీయ రాజకీయాలను ప్రస్తావిస్తూ ఇటీవల జనతాపార్టీ ప్రకటించిన ఆర్థిక విధానం అమలు జరిగినట్లయితే మన దేశం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొనక తప్పదు ప్రభుత్వ రంగ పరిశ్రమలకు తిలోదకాలిచ్చి విదేశీ పెట్టుబడులకు బాహాటంగా తలుపులు తెరచిన జనతా ప్రభుత్వం భారత దేశాన్ని వ్యవసాయక దేశంగానే మిగిల్చి బహుళజాతి కంపెనీల దోపిడికి మార్గాన్ని సుగమనం చేస్తుంది వేల కోట్ల రూపాయల నల్లధనం మరి కొన్ని వేల రూపాయల నల్ల ధనంతో దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తున్న శక్తులను బిగ్గాలను అదుపులో పెట్టలేని ఏ ప్రభుత్వమయినా ధరలను అదుపులో పెట్టడం గాని నిరుద్యోగం మొదలయిన ప్రజా సమస్యలను పరిష్కరించడం అసాధ్యం అని అన్నారు.

పౌరహక్కుల ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించినందుకు జనతా పార్టీకి మార్క్సిస్టుపార్టీ కితాబులిస్తుంది జనతా ప్రభుత్వం కల్పించిన స్వేచ్ఛ ఎవరికి ? స్వేచ్ఛా వ్యాపారంతో ప్రజలను కొల్లగొట్టడానికి గుత్తపెట్టుబడి దారులకు సమాజంలో హీనంగా జీవిస్తున్న పేదరికానికి బలిపశువులుగా యున్న హరిజన, గిరిజన బలహీన వర్గాలపై యథేచ్ఛగా దాడిచేసే వారిని మారణ హోమం జరిపేందుకు భూస్వాములకు స్వేచ్ఛ కల్పించింది గాని కార్మికులు తమ న్యాయమైన హక్కులకోసం పోరాటానికి సిద్ధమయితే వారిపై మీసాలు మినీ మీసాలు ప్రయోగించుకొన్న జనతా ప్రభుత్వం ఎవరికి స్వేచ్ఛ ప్రసాదించుతోందో మార్క్సిస్టు మిత్రులు గమనించాలి సర్వరోగాలకు మూల పాపమే పావనమని చెబుతూ దేశాన్ని వెనక్కు నడిపించదలచుకున్న జనతా పార్టీకి ప్రత్యామ్నాయంగా కమ్యూనిస్టు పక్షాల వామపక్ష ప్రజాతంత్ర శక్తుల సమైక్యత ఒక్కటే మార్గదర్శి' అని స్పష్టీకరించారు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఇందుకూరి సుబ్బరాజు తణుకు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మద్దాల వెంకటస్వామి కూడా ప్రసంగించారు

జూట్ మిల్లు కార్మికులకు 12 శాతం బోనస్

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు నవంబరు 21

ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధ సంఘమైన జూట్ లేబర్ యూనియన్ జూట్ కార్మికులకు నాయకత్వం వహించి ఈసారి కూడా 12 శాతం బోనస్ సాధించింది. యాజమాన్యానికి కార్మిక సంఘాలకు జరిగిన ఒప్పందం ప్రకారం 10 శాతం బోనస్ దీపావళికి చెల్లించారు 2శాతం బోనస్ సంక్రాంతి పండుగకి చెల్లిస్తారు మార్క్సిస్టుపార్టీవారి యూనియన్ మొదటిలో కలిసి వచ్చి మధ్యలో మొరాయించి ఆఖరికి తిరిగి సహకరించింది జాతీయ జూట్ కార్మిక సంఘం మాత్రం మొదటినుంచీ సానుకూలంగా వ్యవహరించింది.

కేంద్ర ప్రభుత్వం జనతాపార్టీ హస్తగతం కావడం నార పరిశ్రమ జూట్ మిల్లులకు ప్రధాన కేంద్రమైన బెంగాలు రాష్ట్రంలో జూట్ కార్మికులకు మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన గల రాష్ట్ర ప్రభుత్వం బోనస్ యివ్వలేకపోవడం అవకాశంగా తీసుకుని ఇక్కడి కార్మికులకు మొదట్లో ఈయాజమాన్యం బోనసునే నిరాకరించింది ఆ తరువాత నాలుగు శాతం చెల్లిస్తామని అప్పైన 8 33 శాతమని అంతకు మించి పైసా చెల్లించమని మంకుపట్టు పట్టింది కార్మికులు అభిప్రాయంలో ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధం కాగానే 12శాతం బోనసు 1976 వ సంవత్సరానికి అంగీకరించక తప్పలేదు

197 వ సంవత్సరంలో 12శాతంబోనస్ సాధించిన జూట్ లేబర్ యూనియన్‌పై మార్క్సిస్టుల యూనియన్ దుమ్మెత్తి అవాకులు చవాకులు విసిరి తెగ ప్రయోగించింది బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వపు వైఖరి అక్కడి కార్మికుల అసంతృప్తిని గమనించి తాను కూడా ఈసారి 12 శాతానికి అంగీకరించింది

రైస్ మిల్లుల కార్మికులకు భీమా సౌకర్యం కలిగించాలి

పూళ్ళ నవంబరు21

రైస్ మిల్లులలో పనిచేసే కార్మికులకు భీమా సౌకర్యం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పూళ్ళ ప్రాంత మిల్లు కార్మికుల సదస్సు తీర్మానించింది

మెకానికల్ సిబ్బందికి బోర్డు కూలీలకు 591 నంబరు ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం కనీస వేతనాలను చెల్లించాలని ముఠా కార్మికులకు ప్రస్తుతం యిచ్చే కూలి రేటుపై రూపాయికు 50పైసలు పెంచాలని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రైస్ మిల్లు కార్మికులకు నాడెంటిపండు చెల్లించాలని, నాలుగు గానీ సెలవుల్లోగాని పనిచేస్తే అదనంగా కూలి ముట్టజెప్పాలని 1975_76 బోనస్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కూడా సదస్సు తీర్మానించింది

శ్రీ గళ్ళ బ్రహ్మానందం సదస్సును నిర్వహించారు

కార్మిక నాయకులు శ్రీ కుంచె అప్పారావు సదస్సును ప్రారంభించారు

శ్రీ దోనె కృష్ణ సందేశంతో సమావేశం ముగిసింది

శ్రీయుతులు కుంచె అప్పారావు బొప్ప సీతయ్య, పైడి సుబ్బమ్మ దోనె కృష్ణ మద్దాల సుబ్బారావు పైడి వెంకన్న, గళ్ళ బ్రహ్మానందం మొదలగు ముగ్గురు వరుసగా అధ్యక్ష ఉపాధ్యక్ష ముగ్గురు కార్యదర్శులు, కోశాధికారి, కమిటీ సభ్యులుగా ఎన్నికైనారు.

పన్నుల బరువు

శాసనసభలోగాని లోకసభలోగాని బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయంటే యావన్మంది ప్రజలు ఎక్కడ కొత్త పన్నులు వచ్చిపడతాయోనని హడలిపోతుంటారు పన్నులు ప్రకటించక ముందే వస్తువులు చీకటి బజారుకు చేరుకుంటాయి పన్నులు తగ్గించినట్లు ధరలు తగ్గించినట్లు ఎక్కడా ఏనాడు కనలేము

ప్రభుత్వం సాగాలంటే, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే పన్నులు కట్టాల్సిందేనని ప్రభుత్వం అంటుంది ఇటు సామాన్య ప్రజలు, రైతులు వ్యాపారస్తులు, పరిశ్రమాధిపతులు అంతా మేము పన్నులు కట్టలేము మొర్రో అని గోల పెడుతుంటారు నిజంగా కట్టలేకపోవటమా లేక ఇలా గోల చేయకపోతే ఇంకా పెంచేస్తారని ఎత్తుగడా లేక పన్నులు నిజంగా భారమయ్యాయా పన్నులు తగ్గితే లాభాలు పెరుగుతాయనే ఆలోచన అన్నది వేరే విషయం

ఇంతకూ ప్రజలు ఎంత పన్ను చెల్లిస్తున్నారు ? ప్రభుత్వానికి పన్నుల రూపేణా వస్తున్న ఆదాయ మెంత ? పరిశీలిద్దాం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ వ్యక్తి సాలుసరి తన నికరాదాయంలో పదో వంతు పన్నుల రూపంలో చెల్లిస్తున్నాడు రూపాయి ఆదాయమైతే పది పైసలు పన్ను చెల్లిస్తున్నాడు

1976 /77లో ప్రస్తుత ధరల ప్రకారం సగటు నికరాదాయం తొమ్మిది వందల రూపాయలైతే చెల్లిస్తున్న పన్ను తొంభై రూపాయలు చెల్లిస్తున్న పన్నులో మూడో వంతు అంటే 31 రూపాయల దాకా అమ్మకం పన్ను రూపములో చెల్లించు కొంటున్నాడు

భారతదేశంలో పన్నురూపేణా రాష్ట్రాలు సంపాదిస్తున్న ఆదాయం లెక్క ప్రకారం మన రాష్ట్రము నాలుగో స్థానము ఆక్రమిస్తుంది

అమ్మకం పన్ను భూమిశిస్తు ఎక్సైజు డ్యూటీ, ఎక్సైజు సుంకం స్టాంపు రిజిస్ట్రేషన్ ఫీజులు మోటారు వాహనాలపై పన్ను—ఇవి ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం విధించే పన్నులు కేంద్రప్రభుత్వం వసూలు చేసే ఆదాయం పన్ను ఎక్సైజ్ డ్యూటీ ఎక్సైజు పన్నులో మనకు వాటా వస్తుంది ఈ పన్నుల రూపంలో 1961 62లో ప్రజలు 56 కోట్లు చెల్లించగా 19/ 77 బడ్జెట్ ప్రకారం 442 కోట్ల రూపాయలు అంటే ఎనిమిది రెట్లు చెల్లిస్తున్నారు రాష్ట్రానికి వచ్చే మొత్తం ఆదాయంలో మూడింటి రెండువంతులు పన్నుల రూపేణా వస్తుంది మొత్తం ఆదాయంలో పన్నుల రూపేణా ఇంత భారీగా వచ్చే ఆదాయాల దామాషా గత పదిహేను సంవత్సరాలుగా ఏమీ మారలేదు పన్నుల రూపేణా ప్రభుత్వం ప్రతి ఒక్కరి దగ్గరనుంచి ఇంత డబ్బు గుంజేస్తుందా అని అనుకొనేరు మన రాష్ట్రం ఈ విషయంలో ఎనిమిదో స్థానంలో వుందని పంజాబులో సగటున ప్రతి వ్యక్తి 1[illegible] రూపాయలు చెల్లిస్తున్నాడని గుర్తుంచుకోవాలి ఈ 15 సంవత్సరాల కాలంలో దేశంలో పన్నుల వసూళ్ళు 134 శాతం పెరిగితే రాష్ట్రంలో 129 శాతం మేరకే పెరిగాయి

అయితే అన్ని రాష్ట్రాలలోలాగే మన రాష్ట్రంలో కూడా 1970 తర్వాత పన్నుల భారం మరీ ఎక్కువైంది మొదటి పది సంవత్సరాల కాలంలో పన్నురూపేణా ప్రభుత్వం ఎంత ఆదాయం సంపాదించిందో గత అయిదు సంవత్సరాల కాలంలోనే అంత మొత్తాన్ని సంపాదించింది.

మాది ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం కాబట్టి భూమిశిస్తు రూపేణా ఆదాయం ఎక్కువ రాలు [illegible] వుంటాయి రైతులు చెల్లించాల్సిన పన్ను చెల్లించలేదని బడ్జెట్ ఎక్కువ భాగం రైతులకోసం ఖర్చు చేస్తుండగా, వారి వద్దనుంచి తక్కువ ఆదాయం వస్తుందని అందుచేత వ్యవసాయాదాయంపై పన్ను వేయాలని కేంద్రం తరచుగా అంటూ వుంది భూమిశిస్తుపేర అత్యధిక మొత్తాన్ని వసూలు చేస్తున్న రాష్ట్రాల్లో మొదటిది ఉత్తర ప్రదేశ్, రెండవది మన రాష్ట్రమూ ; 15 సంవత్సరాల్లో భూమిశిస్తు 229 శాతం పెరిగింది. ఇంతగా ఏ రాష్ట్రంలోను పెరగలేదు సగటున హెక్టారుకు 28 రూపాయల భూమిశిస్తు వసూలు అవుతుండగా ఒక్క బీహారులో ఇప్పటి రూపాయలు చెల్లిస్తున్నారు తక్కిన మిగతా ఏ రాష్ట్రంలోనూ పదహారు రూపాయలు మించి లేదు అయితే పంజాబు, తమిళనాడు, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాల్లో భూమిశిస్తు నుంచి ఆదాయం తగ్గింది

అన్నిటికన్నా ఎక్కువ ఆదాయం అమ్మకం పన్ను నుంచి లభిస్తుంది మొదట్లో కేవలం 5 కోట్ల రూపాయలు వచ్చే ఆదాయం 153 కోట్లకు అంటే 930 శాతం పెరిగింది 1973_74 నుంచి 1976 77 మధ్యకాలంలో 74 కోట్లువస్తున్న ఆదాయం ఒక్కసారిగా రెట్టింపు పెరిగిపోయింది. అమ్మకంపన్ను తర్వాత ఎక్కువలో ఎక్కువ ఆదాయం వచ్చే పన్నులు ఎక్సైజు సుంకం ఇది కూడా తొమ్మిది నుంచి రు. 75 కోట్లకు పెరిగింది నడుస్తున్న సంవత్సరంలో ఈ ఆదాయం అంచనా 91 కోట్ల రూపాయలు మొత్తం భారత దేశంలో ఈ ఆదాయం విషయంలో మనది అగ్రస్థానం అయితే తలసరి పన్ను లెక్కన చూస్తే పంజాబుది మొదటి స్థానం మనది నాలుగోది

మోటారు వాహనాల మీద పన్ను మన రాష్ట్రంలో వున్నంత ఏ రాష్ట్రంలోనూ లేదని అంటుంటారు ఇది నిజం కావచ్చునేమో గాని వచ్చే ఆదాయం మాత్రం రు 28 కోట్లు మొదలు మూడు కోట్లుండే రాష్ట్రాల్లో మనది ఆరోస్థానం

పన్నులనుంచి వచ్చే ఆదాయంలో ఏయే పన్నుల ఎంతెంత శాతం పెరిగాయో చూస్తే 1961 2 19/ ,77 మధ్య కాలంలో భూమిశిస్తు 18 నుంచి 34కు, ఎక్సైజు 15 నుంచి 17 కు పెరుగగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ పన్నునుంచి ఆదాయం 6నుంచి 4కు పడిపోయింది ఈ మధ్య కాలంలో చాలా ఎక్కువగా పెరిగింది భూమిశిస్తు 229 శాతం చాలా ఎక్కువగా పెరిగింది. (అమ్మకంపన్ను 930 శాతం) కేంద్రం విధించే పన్నుల్లో వాటా అలా వుంది రాష్ట్ర ప్రభుత్వం విధించిన పన్నులే చూస్తే అవి 81 శాతం పెరిగాయి (పి.ఎస్.ఎన్.)

శ్రీ గొరపాటి, శ్రీ సుబ్బారావుల అభినందన సభ

విజయవాడ నవంబరు 21

కనకదుర్గదేవాలయ ట్రస్టీబోర్డు ఛైర్మన్ శ్రీ గొరపాటి వెంకటేశ్వరరావు ట్రస్టీ సభ్యులు శ్రీ యం సుబ్బారావుల అభినందన సభ హోటల్ నటరాజ్‌లో జరిగింది.

డాక్టర్ పిన్నమనేని వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు శ్రీ యం సీతారామరాజు శ్రీ యన్ వెంకటేశ్వరరావు శ్రీ వై వెంకటేశ్వరరావులు వక్తలుగా వారిరువురను అభినందించారు ప్రారంభంలో శ్రీ టి యస్ కృష్ణమూర్తి స్వాగతం చెప్పారు శ్రీ జి వి యం బసిరెడ్డి వందన సమర్పణ చేశారు (వి వి.)

ప్రజల ఉత్తరాలను పోలీసులు చదివితే తప్పేందని ట్రూడో

ఒటావా నవంబరు 21

ఉత్తరాలను పోలీసులు ముందు చదివితే పౌరస్వేచ్ఛకు భంగం కాదని కెనడా ప్రధాని పియరీ ట్రూడో చెప్పారు.

గత ఏడాది కెనడా పోలీసులు ఇలా ఒక ఉత్తరం ముందుగా చదవటంవల్ల ఆ సమాచారంతో జపాన్ రెడ్ ఆర్మీ టెర్రరిస్టును పట్టుకుని జపాన్ ప్రభుత్వానికి అప్పగించగా అక్కడ దొరికించి జైలు శిక్ష విధించారని ఆయన నిన్న చెప్పారు ఇది నైతికంగా సమర్థనీయమైనప్పటికీ ప్రజలు అంతగా వ్యతిరేకించబోరన్నారు.

లక్నోలో పేరుమోసిన క్రిమినల్ లాయర్, కుటుంబ సభ్యుల హత్య

లక్నో నవంబరు 21

కొద్దిరోజుల క్రితమే రిటైర్ అయిన ప్రభుత్వ న్యాయవాది శ్రీ జగత్ బహదూర్ శ్రీవాత్సవ, ఆయన భార్య, ముసలి అత్తగారు. ముగ్గురినీ మొన్న తెల్లవారుజామున దారుణంగా హత్యచేశారు

హంతకులు ఒక మొద్దుబారిన ఆయుధంతో వారి తలలు చితుకగొట్టారు ముగ్గురూ అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు

పేరుమోసిన క్రిమినల్ న్యాయవాది శ్రీవాత్సవపట్ల కక్షగల గుర్తైన నేరస్థుల ముఠా ఈ హత్యలు చేసి వుంటారని పోలీసుల భావన.

ఈ హత్యలపై సి బి డి విచారణకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది ముఖ్యమంత్రి శ్రీ రామ్ నరేష్ యాదవ్, శ్రీ వాత్సవ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు

ముఖ్యమైన కేసులు

షమీమ్ రహ్మానీ కేసు ప్రాంతీయ సాయుధ పోలీసుల తిరుగుబాటు మీసా దుర్వినియోగం కేసులతో సహా అతి ముఖ్యమయిన కేసులలో శ్రీవాత్సవ ప్రాసిక్యూషన్ నిర్వహించారు

ఉదయం యింటో ఎవ్వరూ లేవకపోవటంతో ఎంతసేపు పిల్చినా [illegible] 9 30 గంటలకు శవాలను కనుగొనడం జరిగింది

శ్రీ వాత్సవ ఆయన భార్య శవాలు రెండూ వేర్వేరు పడక గదుల్లో వున్నాయి. అత్తగారి శవం ఆ రెండు గదుల మధ్య పడి వుంది

కిటికీకి వున్న ఇనుప గ్రిల్‌ను తొలగించి హంతకులు యింట్లో ప్రవేశించారు. శ్రీవాత్సవకున్న మూడు కుక్కలకూ మందు పెట్టారు

ఉదయం పోలీసులు తలుపులు బద్దలుకొట్టి ఆయనయింట్లో ప్రవేశించినపుడు ఆయన ఛాతీపై "మృత్యు నగరం" అనే క్రైమ్ డిటెక్టివ్ నవల వుంది

శ్రీ వాత్సవ హత్య జరిగినపుడు కొంత గొడవ జరిగి భార్య అత్త మేలుకొని వుంటారని కాని వారిద్దరూ ఆయన సాయానికి వచ్చేముందే చంపబడ్డారు

పోలీసులు ఎంత ప్రయత్నించినా హంతకుల ఆచూకీకి యిపాటి ఆధారాలూ దొరకలేదు

రెండు రోజుల క్రితమే శ్రీ వాత్సవ కుమారుడు ఫ్రాన్స్ వెళ్ళాడు ఆయన కొక కుమార్తె కూడా వుంది.

టెండరు నోటీసు

గ్రామపంచాయితీ కార్యాలయము కనిగిరి

ఆర్ సి. నెం 294/77 ఎ 1 తేది 17-11 1977

ప్రకాశంజిల్లా కనిగిరి తాలూకా కనిగిరి గ్రామపంచాయితీకి చెందిన ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు గాను సీలువేసిన టెండర్లు రిజిస్టరు కంట్రాక్టరుల నుండి ది 3 12 77 న సాయంత్రము 3 00 గంటలవరకు ఈ గ్రామ పంచాయితీ కార్య నిర్వహణాధికారిగారిచే గాని లేక వారి అధికారము పొందినవారిచేగాని స్వీకరించబడి అదేరోజు హాజరైన టెండరు దార్ల సమక్షమున 3 30 గంటలకు తెరువబడును టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును

1. చెక్కులు డ్రాఫ్టులు అంగీకరించ బడవు
2. ధరావతు [illegible] రు 5/ లు చొప్పున చెల్లించి రసీదు జతపర్చవలెను.
3. ధరావతులేని టెండర్లు అంగీకరించ బడవు
4. టెండరు ఫారము అంకెలు అక్షరములలో తెలుప వలయును

వ నెం.	పనివివరం	ఎస్టిమేటు విలువ	చెల్లించవలసిన విలువ
1	బొడ్డు దారిదిమండి అంకాళమ్మ గుడివరకు తారురోడ్డు వేయుట	6 000/	300.
2	బయస్ హాస్టల్ నుండి ఎస్ కోటిరెడ్డి యింటివరకు తారురోడ్డు వేయుట	5 500 .	275/
3	బయస్ హాస్టల్ నుండి పంచాయితీ సమితి ఆఫీసువరకు తారురోడ్డు వేయుట	7 300/.	365/
4	మటన్ మార్కెటునుండి బొడ్డు దారిది వరకు తారురోడ్డు వేయుట	6 5 0/.	32?/
5	పంచాయితీ సిబ్బందికి 1977 78వ సంవత్సరమునకు డ్రస్సు సప్లయి చేయుట		200/.

(సం.) పి డబ్ల్యు. శ్రీనివాసరావు
కార్యనిర్వహణాధికారి

శ్రీ స్టీఫెన్ ప్రకటన ఆధారరహితం

కేరళ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ నాయర్ ఖండన

కొట్టాయం నవంబరు 21

ఇటీవల జరిగిన కేరళ పి సి సి. ఎన్నికలలో యితర పార్టీల ఆ పార్టీల మంత్రుల జోక్యం వుందంటూ శ్రీ సి. యం స్టీఫెన్ ఓడిపోయిన అభ్యర్థి చేసిన ప్రకటనకు ఆధారం లేకపోవడమేకాక, కాంగ్రెస్ వాదులను నిందించడమేనని కేరళ పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వరదరాజన్ నాయర్ విస్పష్టం చేశారు.

అధ్యక్ష ఎన్నికలవల్ల ఏ కారణం వల్లనైనప్పటికీ అన్ని తరగతుల ప్రజలు అసాధారణమైన ఆసక్తి ప్రదర్శించారని ఆయన చెప్పారు అసాధారణ ఇతరపార్టీలు కూడా యీ ఎన్నికలవల్ల ఆసక్తి ప్రదర్శించి వుండవచ్చును. కాని ఆసక్తి జోక్యంకాదని అది తప్పుడు అభిప్రాయమని ఆయన తెలిపారు

మేనకా, సంజయ్‌ల పిటిషన్‌పై విచారణ నవంబరు 28కి వాయిదా

న్యూఢిల్లీ నవంబరు 21

తమ ప్రయాణంపై ఆంక్షలను విధిస్తూ జారీ చేసిన ఉత్తరువులను సవాలు చేస్తూ శ్రీ సంజయ్‌గాంధీ ఆయన సతీమణి మేనకాగాంధీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ నవంబరు 28 కి వాయిదా వేయబడింది

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషను

టెండరు నోటీసు

నెం. 11/సి.ఇ/77-78 తేదీ: 8-11-77

ఈ క్రిందిపనులు చేయుటకు విడివిడిగా సీలువేసిన టెండర్లు ఏ పి ఎస్ ఆర్ టి. సి కి చెందిన ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల వారి కార్యాలయములలో ఈ క్రింద తెలియజేయబడిన తేదీలలో 14 00 గంటలవరకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిని ఏపి ఎస్ ఆర్ టి సి రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి పి డబ్ల్యు డి ఆర్ అండ్ బి, రైల్వేలు, మునిసిపాలిటీలు మొదలగు కాంట్రాక్టరు కూడా టెండరు పెట్టవచ్చును అయితే వారు కూడా రేపటిలోగా రిజిస్టరు చేయించుకోవాలి టెండర్లు స్వీకరించిన అదే రోజున 14 30 గంటలకు తెరువబడును టెండరుదారు లేక టెండరుదారుని అధికారము పొందిన ప్రతినిధి హాజరు కావచ్చును.

వరుస నెం.	పని పేరు	సుమారు పని విలువ (లక్షలలో)	ఇ. డి. యం. మొత్తం: టెండరుతో పాటు 1½% చొప్పున డి డి	ఇ. డి. యం. మొత్తం: అగ్రిమెంటు సమయంలో 1% చొప్పున	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు స్వీకరించు తేది
1	2	3	4	5	6	7	8
1	నల్లగొండ జిల్లా సూర్యాపేటలో ఆఫీసు బిల్డింగ్ నిర్మాణం	రు 2 30	రు 3450	రు 2300	8 నెలలు	రు. పై 105 00	12 12 77
2	హైదరాబాదు జిల్లా తండూరులో ఆఫీసు బిల్డింగ్సు నిర్మాణము	2 00	3000	2000	6 నెలలు	105 00	డిటో
3	మహబూబ్‌నగర్ జిల్లా వరిగిలో ఆఫీసు నిర్మాణము	1.70	2550	1700	6 నెలలు	52.50	డిటో
4	గుంటూరు జిల్లాలో రహదారి పక్క షెల్టర్లు						
	ఎ గుంటూరు - కొల్లిపర్ర రోడ్డు వెంట 5 రహదారి పక్క షెల్టర్ల నిర్మాణము 2 వ పిలుపు	0.87	1305	870	3 నెలలు	52 50	డిటో
	బి గుంటూరు పొందుగల రోడ్డు వెంట 6 రహదారి షెల్టర్ల నిర్మాణము (2 వ పిలుపు)	1.04	1560	1040	3 నెలలు	52 50	డిటో
5	గుంటూరు జిల్లా గురజాల బస్ స్టేషన్ నిర్మాణము	2 00	3000	2000	6 నెలలు	105 00	డిటో
6	విశాఖపట్నం జిల్లా యలమంచిలిలో బస్ స్టేషన్ నిర్మాణము [2 వ పిలుపు]	4.76	7140	4760	8 నెలలు	105 00	డిటో
7	ప. గోదావరి జిల్లా గొటవల్లిలో బస్‌డిపో నిర్మాణము	10 50	15750	10500	9 నెలలు	150 00	డిటో
8	తూ. గోదావరిజిల్లా పిఠాపురంలో బస్ స్టేషన్ నిర్మాణం	6 00	9000	6000	8 నెలలు	డిటో	డిటో
9	తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంలో బస్‌స్టేషన్ నిర్మాణం	5.60	8400	5600	8 నెలలు	డిటో	డిటో
10	తూర్పు గోదావరిజిల్లా సామర్లకోటలో బస్ స్టేషన్ నిర్మాణము	6.00	9000	6000	8 నెలలు	డిటో	డిటో
11	తూర్పుగోదావరిజిల్లా గోకవరంలో బస్ స్టేషన్ నిర్మాణము	3 80	5700	3800	6 నెలలు	డిటో	డిటో

1. టెండరు డాక్యుమెంట్ల సప్లయి కొరకు ఆయా ఎ పి యస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పేర స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ బ్రాంచి మీదనైనా టెండరు డాక్యుమెంటు ఖరీదుకు బ్యాంకు డ్రాఫ్టు తీసి ఈ క్రింద తెలియజేయబడిన తేదీనగాని ఆ లోపునగాని చేరునట్లు పంపాలి ఈ క్రింది తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు టెండరు డాక్యుమెంట్లు వ్యక్తిగతంగాగాని లేదా వారిచే అధికారం పొందిన ఏజంట్ల ద్వారాగాని లేక పోస్టలు ఛార్జిల క్రింద అదనంగా రు. 2.50 చెల్లించి పోస్టలులో జరిగే ఆలస్యానికి టెండరుదారు బాధ్యతపై పోస్టుద్వారా పొందవచ్చును.

2 టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితిలోనూ తిరిగి యివ్వబడదు.

3 లక్షపైన ఉన్న పనులకు నిరుద్యోగులైన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేటులకు ఇ యం డి నుండి మినహాయింపు వుండదు

4 ఎట్టి కారణము తెలుపకనే ఏ ఒక్క టెండరునయినా పాక్షికంగా లేక పూర్తిగా నిరాకరించు అధికారము ఎ పి యస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కలదు

5 టెండరుదారులు ఇన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు టెండరుకు జతపరచి పంపాలి.

6 ఆ యా పనులకు సంబంధించిన ప్లానులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల వద్ద పరిశీలన కొరకు లభించును.

7 అన్ని అయిటములకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేదీ 30-11-77.

8 అన్ని అయిటములకు టెండరు షెడ్యూళ్ళు 1-12-77 నుండి 3-12-77 వరకు (రెండు రోజులు కలుపుకొని) లభించును

నోట టెండర్లు అయిటం 1 నుండి 3 వరకు ఎగ్జిక్యూటివు ఇంజనీరు, హైదరాబాదు 11 వారిచేత, అయిటం 4 5 లు ఎగ్జిక్యూటివు ఇంజనీరు విజయవాడ వారి చేత అయిటం 6 ను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, విశాఖపట్నం వారిచేత అయిటం 7 నుండి 11 వరకు ఎగ్జిక్యూటివు ఇంజనీరు రాజమండ్రి వారిచేత స్వీకరించబడును.

ప్రేషన హైదరాబాదు
తేది 8-11-1977

ఐ వి వేణుగోపాలరావు,
చీఫ్ సివిల్ ఇంజనీర్.

APSRTC/375/77.

పోలీసుశాఖలో అవకతవకల సర్దుబాటు ఆవశ్యకత: జాతియస్థాయి సదస్సు సిఫార్సు

హైదరాబాదు, నవంబరు 21

పోలీసుశాఖలో అవకతవకలను సరిదిద్దుకోవాలని, తన ఇంటిని ముందు చక్కదిద్దుకోవాలని యిక్కడ మూడు రోజులపాటు జరిగిన జాతీయస్థాయి పోలీసు ఉన్నతాధికారుల సదస్సు సిఫార్సు చేసింది

సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీసు అకాడమీ రజతోత్సవాల సందర్భంగా "పోలీస్ ఎట్ ద క్రాస్ రోడ్స్" అన్న అంశంపై నిర్వహించిన యీ సదస్సు నేడు ముగిసింది

జాతీయ పోలీసు కమిషన్ సభ్యులు శ్రీ రుస్తుంజీ, శ్రీ సార్జెంట్‌లతో పాటు పోలీసు శాఖలో అత్యున్నత పదవులు నిర్వహించిన ఎలాంటి ముఖ్యులు అనేక మందితో బాటు డి ఐ జి లు యీ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు సర్వాంగసమగ్రంగా చర్చలు జరిగాయని యీ సిఫార్సులకు చాలా ప్రాముఖ్యం కలదని సదస్సు ముగింపు సభలో పేర్కొన్నారు.

పోలీసులు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో వారికి పూర్తి స్వేచ్ఛ వుండాలని వారిపై ఎలాంటి రాజకీయ వత్తిడులు వుండరాదనే విషయంలో సదస్సులో పూర్తి ఏకాభిప్రాయం కుదిరింది న్యాయవిరుద్ధమైన చట్టాలకు విరుద్ధమైన ఉత్తరువులను అమలు జరపకుండా నిరాకరించే స్వేచ్ఛ వుండాలనే అభిప్రాయం వ్యక్తమయింది చట్టాన్ని నిష్పక్షపాతంగా ఏ రాజకీయ లేదా తదితర వత్తిడులకు లొంగకుండా పోలీసులు అమలు జరపాలని సదస్సు పేర్కొంది పోలీసుల పని విధానంపై రాజకీయ వాతావరణం ప్రభుత్వం కల్పించిందని ఏకగ్రీవంగా భావించారు. అయితే పోలీసులు విధి నిర్వహణను న్యాయమంగా జరిపేందుకు రాజకీయ వాతావరణంలో ఏవిధమైన మార్పులు చేయాల్సి వుందో సదస్సు స్పష్టంగా సూచించలేక పోయింది ఈ విషయంలో పోలీసులు ఏమి చెయ్యలేదని రాజకీయనేతలే ప్రజాస్వామ్య సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకుని వాంఛనీయమైన మార్పులు తేవాలని సదస్సు అభిప్రాయపడింది

ప్రజలకు నిరసన లేదా భేదాభిప్రాయాన్ని ప్రకటించేందుకు రాజ్యాంగపరంగా లభించిన హక్కును పోలీసు, ప్రభుత్వం కూడా గుర్తించాలని సదస్సు స్పష్టం చేసింది. అయితే ఆందోళనలు హేతుబద్ధమైన పరిమితులలోనే వుండాలని పేర్కొన్నారు.

తనకన్నా ఉన్నతాధికారులు చట్ట వ్యతిరేకంగా యిచ్చే వుత్తర్వులను పట్టించుకోకుండా నిరాకరించే పోలీసు అధికారులకు రక్షణ కల్పించవలసిన ఆవశ్యకతను సదస్సు నొక్కి చెప్పింది. అయితే ఆ రక్షణ ఏ విధంగా ఏ యంత్రాంగం ద్వారా కల్పించాలి అన్నది స్పష్టంగా సదస్సు పేర్కొనలేక పోయింది

గవర్నర్ ప్రసంగం

సదస్సు ముగింపు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ ప్రసంగిస్తూ ఏ ప్రక్క నుండి వచ్చినా అన్ని రకాల రాజకీయ వత్తిడులను పోలీసులు ఎదుర్కోవాలని కోరారు.

సంప్రదాయకంగానే భారత సైన్యాలు రాజకీయాలకు దూరంగా వుంటున్నాయని అయితే దురదృష్టవశాత్తు సివిల్ పోలీసులు మాత్రం రాజకీయాంశాలపై ఎక్కువ ఆసక్తి మొగ్గు కనబరుస్తున్నారని, గవర్నరు చెప్పారు

రాజకీయ వాదులతో ఎక్కువగా పని చేయవలసిన అవసరం పోలీసులకు వుందని అయితే వారు ప్రవర్తించవలసిన దాని కన్నా ఎక్కువగా ప్రవర్తించ కూడదని ఆమె తెలిపారు.

రాజకీయ వాదులు వస్తారు, పోతారు అయితే పోలీసు యంత్రాంగం అలాంటిది కాదని చెప్పారు.

సరిహద్దు భద్రతా దళాల మాజీ డైరెక్టర్ జనరల్ శ్రీ రుస్తుంజీ ప్రసంగిస్తూ పోలీసు శాఖ తన ఇంటిని ముందు చక్కచేసుకోవాలని నొక్కి చెప్పారు. మనమెక్కువ తప్పు చేశామని తెలుసుకోవాల్సిపోతున్న సమాజాల ఆంతరంగిక గొడవలు. కాగితాల మీద పని ఎక్కువ కావడంవంటి అనేకసమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

కేంద్ర రిజర్వు పోలీసు మాజీ డైరెక్టర్ శ్రీ సార్జెంట్ ప్రసంగిస్తూ భవిష్యత్తు మరింత గందరగోళంగా వుండబోతున్నదని అన్నిటికీ సిద్ధంగా వుండాలని కోరారు

పోలీసు శాఖలో ఐక్యత సంఘీభావం వుండాలి అవి యిప్పుడు లేవని తెలిపారు నేరస్తుల విషయంలో మూడో డిగ్రీ పద్ధతులను అవలంబించడాన్ని సార్జెంట్ ప్రస్తావించి 1971 లో పోలీసు కమిషన్ చేసిన సిఫార్సులు బుట్టదాఖలా అయ్యాయని అన్నారు.

ఈ మూడో డిగ్రీ పద్ధతులకు 95 శాతం మంది ఐ పి యస్ అధికారులు వ్యతిరేకం అయితే ఐ ఏ. యస్ అధికారులు పూర్తిగా వాటిని బలపరుస్తున్నారని వెల్లడించారు

నేరస్తరంగంలో చట్టాలు చేసేవారు పోలీసులు కొత్తగా బెత్తం అనే నాలుగు రిలే పరుగు పోటీలో పాల్గొనే క్రీడాకారుల వంటి వారని, అందువల్ల ఒక్క పోలీసులు బాగా పరిగెత్తినా ప్రయోజనం లేదని ఆయన తెలియ జేశారు

పోలీసు సెమినార్‌లో విదేశస్తుడు

ఇక్కడి జాతీయ పోలీస్ అకాడమీలో జరిగిన సదస్సులో ఒక బ్రిటన్ పోలీసు అధికారి కూడా పాల్గొనడం పలువురికి చాలా ఆశ్చర్యం కలిగించింది

బి పొల్లార్డు అనే ఆ వ్యక్తి బ్రిటన్‌లో ఒక పోలీసు సూపరింటెండెంట్ అని విశ్వాసనీయులు చెప్పారు. భారత దేశంలో 10 రోజుల పర్యటనకు ఆయన ఇక్కడకు వచ్చారట. సదస్సును గురించి విని హైద్రాబాద్ వచ్చి ఇందులో పాల్గొన్నారట

అత్యున్నత స్థాయిలో జరిగే ఈ సదస్సులో అందరూను పూర్తిగా ఆత్మవిమర్శ చేసుకొంటున్న సదస్సులో ఒక విదేశీయుణ్ణి ఎలా అనుమతించారా అన్నది ఆశ్చర్యం కలిగించింది. ఆయన సెమినార్లలో కూడా ప్రసంగించారు. బ్రిటన్ పోలీసు శాఖలో అవినీతి అన్నది అసలే లేదని ఆయన చెప్పారు ఒక మూవీ కెమెరాను కూడా బ్రిటిష్ పోలీసు అధికారి తీసుకవచ్చారు

ప్రభుత్వరంగంలోని ఉక్కుఫ్యాక్టరీలకు సమన్వయ కంపెనీ

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ నవంబరు 18

సమన్వయీకృత ఉక్కు సముదాయంగా నిర్వహణ నిమిత్తం ప్రభుత్వ రంగంలోని ఉక్కు ఫ్యాక్టరీలన్నింటిని మొత్తంగా సమన్వయ కంపెనీ ఇంటిగ్రేటెడ్ కంపెనీ, కిందకు తీసుకురావాలని ప్రభుత్వం తలపెట్టినట్లు కేంద్ర ఉక్కుగనుల శాఖ స్టేట్ మంత్రి శ్రీ కరియాముండ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

రైల్వే మంత్రితో ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్‌నాయకుల చర్చలు

విజయవాడ నవంబరు 21

రైల్వే పని సమస్యలు కోర్కెలపై రైల్వేమంత్రి శ్రీ మధుదండావతేతో ఆల్ ఇండియన్ రైల్వే వర్కర్సు ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంటు శ్రీ ఉమాపార్వతీకృష్ణన్ (యం పి.), ప్రధాన కార్యదర్శి దక్షిణ మధ్య రైల్వే వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ పి కె కుమారన్, నార్తరన్ రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీకృష్ణ ఈశాన్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మేనకాశీ సహా, సంయుక్త కార్యదర్శి శ్రీ జె ఎ ఉపాధ్యాయ, పశ్చిమ రైల్వే వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌కిలారీశర్మ దక్షిణ రైల్వే లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపీనాథన్‌లు అక్టోబరు 31 వ తేదీన ఢిల్లీలో చర్చలు జరిపారు.

1974 మే సమ్మెలో యింకా మిగిలి ఉన్న సమస్యలపై చర్చలు కొనసాగించడం జీవన వ్యయ సూచిక పెరుగుదల వల్ల చెల్లించవలసిన అధిక ధరల అలవెన్సు క్యాజువల్ కార్మికుల సమస్యలు ఈశాన్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుర్తింపు ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫాక్టరీ వర్కర్సు యూనియన్ గుర్తింపు రైల్వేలలో పారిశ్రామిక సంబంధాలు బి ఆర్. డబ్ల్యు ఎఫ్. గుర్తింపు మొదలగు విషయాలపై చర్చలు జరిగాయి

ముందుగా రైల్వే మంత్రి, తాను అన్ని ఫెడరేషన్లతోనూ చర్చలు జరుపుతున్నట్లు, యీవిధంగా మొదటిదఫా చర్చల అనంతరం అందరు లేవనెత్తిన విషయాలపై రైల్వే మంత్రివర్గం ముందు ప్రకటన చేస్తానని చెప్పారు దీనిపై ఎన్.ఎఫ్.ఐ ఆర్ ఎన్ హో భాగస్వాములైన అందరితోనూ చర్చలు జరపాలని యీ ప్రతినిధివర్గం కోరింది.

బోనస్ విషయంపై ప్రత్యేకంగా జరిపిన చర్చలకు దానికి ప్రత్యామ్నాయంగా 1? కోట్లు రూపాయలు కిచ్చామనే విషయంపై యీ ఫెడరేషన్ ప్రతినిధులు తమ తీవ్ర అసంతృప్తి ప్రకటించారు,

డి ఎ. విషయంలో మంత్రి ఏమీ వాగ్దానం చేయలేదని, ప్రభుత్వానికి యీ ప్రతినిధివర్గం అభిప్రాయాలు తెలుపుతానని చెప్పారు.

క్యాజువల్ కార్మికుల సమస్యలు వేతనాలు వారిని వైద్యపరీక్షలు చేసి సీనియారిటీ ప్రకారం పర్మనెంటు ఉద్యోగాల కొరకు జాబితాలు తయారుచేసి పెట్టడం వగైరా వివరాలు చర్చించడం జరిగింది నేడే వారి యువర్ణానికి కూడా నిర్ణయించడమైంది

ఈశాన్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుర్తింపు విషయం పరిశీలిస్తానన్నారు ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ యూనియన్ గుర్తింపు విషయం ఉత్పత్తి యూనిట్లు యూనియన్‌ల గుర్తింపు విషయంలో ముడిపడి వుందని, అది పరిశీలనలో వుందని చెప్పారు అదేవిధంగా యీ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పక్షిణామూర్తి డివిజనల్ చేర్చుకొనే విషయం సానుభూతితో పరిశీలిస్తానని మంత్రి చెప్పారు.

ఇండియన్ రైల్వే వర్కర్సు ఫెడరేషన్ గుర్తింపు, రైల్వేలో పారిశ్రామిక సంబంధాల విషయంపై ప్రత్యేకంగా చర్చల అనంతరం ఒక లేఖ వ్రాసి పంపారు.

ఇండియన్ రైల్వే వర్కర్సు ఫెడరేషన్ ద్వితీయ మహాసభ మద్రాసులో 1978 జనవరిలో జరపడానికి నిర్ణయించడమైనది సదరన్ రైల్వే లేబర్ యూనియన్ యీ మహాసభకు సన్నాహాలు ప్రారంభించింది.

మద్రాసు నగరంలోని ముఖ్య ట్రేడ్ యూనియన్ల కేంద్ర పరిశ్రమ కార్మిక సంఘాలతో సహా ప్రతినిధుల సమావేశం అక్టోబరు 14 వ తేదీన జరిగింది ఆ సమావేశంలో 51 మందితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కళ్యాణ సుందరం (ఎం పి) అధ్యక్షులుగానూ శ్రీ ఆర్ గాన్ శ్రీ ఆర్ లక్ష్మీనారాయణమూర్తి సంయుక్త ప్రధాన కార్యదర్శులుగానూ ఎన్నుకొన్నారు.

వివిధ దేశాల రైల్వే కార్మిక సంఘాలు ఆహ్వానించబడ్డాయి.



సెక్సు హాస్పిటల్

దుర్బలానికి లోనై దాంపత్య సౌఖ్యంఅనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ.2.(A.P)

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు.

నరసాపురం పురపాలక సంఘం

టెండరు నోటీసు

నరసాపురం పురపాలక సంఘమునకు నైటు సాయిల్ కార్టు సప్లయి చేయుటకు సీలు టెండర్లు ది 6 12 77 తేది సాయంకాలం 4 30 వరకు తీసుకొనబడును. రూ 200/-లు డిపాజిటు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి సదరు టెండర్లు దాఖలు చేయవలెను నైటు సాయిల్ కార్టు యొక్క వివరము స్పెసిఫికేషన్లు టెండరు ఫారం పన్ను వగయిరాల నిమిత్తం రూ 5/ లు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవచ్చును.

సం॥. ఎ. సాంబశివరావు,
కమిషనరు అండ్ స్పెషలాఫీసరు
మునిసిపల్ ఆఫీసు, నరసాపురం

విశాఖపట్నం పోర్టుట్రస్టు

టెండరు నోటీసు

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు బిల్డింగ్ వద్ద లైబ్రరీ కొరకు అడిషనల్ లంచ్ రూం పైన మొదటి అంతస్తు నిర్మాణము చేయుట కొరకు నిర్ణీతఫారంములో సీలువేసిన టెండర్లు అనుభవముగల కాంట్రాక్టర్లనుండి 29 11 77 సా॥ 3 గంటల వరకు కోరబడుచున్నవి ఎస్టిమేటెడ్ మొత్తం రు 1 14 042 లు టెండర్లు అదే రోజు సాయంకాలం 3 00 తరువాత తెరవబడును.

టెండర్లు 28 11.77 వరకు మాత్రమే ఆఫీసు పనివేళలలో జారీ చేయబడును పైన తెలిపిన సమయం తరువాత వచ్చిన టెండర్లు నిరాకరించబడును టెండరుదారు గతంలో ఇలాంటి పనులను నిర్వహించినట్లు ధృవపరచు పత్రములు ప్రస్తుత సాల్వెన్సీ సర్టిఫికెటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు మరియు సంస్థ అయినట్లయితే పార్టనర్‌షిప్ డీడు దాఖలు చేసి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును.

టెండరు పేపర్లు జారీ చేయుటకు దరఖాస్తులు 25 11 77 వరకు మాత్రమే అంగీకరించబడును పైన తెలిపిన తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు

అభిలాషగల టెండరుదారు టెండరు డాక్యుమెంట కొరకు రు 75 డెబ్బది అయిదురూపాయలు మాత్రం ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు అక్లొకేషన్ 38 వారికి చెల్లించి టెండరు ఫారము కొరకు పెట్టుకొను అభ్యర్థనకు జతపరచి చీఫ్ ఇంజనీరు విశాఖపట్నం పోర్టుట్రస్టు వారికి పంపి టెండరు ఫారములు పొందవచ్చును డాక్యుమెంటు పోస్టుద్వారా పంపుటకు పోస్టలు ఛార్జిల క్రింద అదనంగా రు 10/ లు పంపాలి అయితే ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరు విశాఖపట్నం పోర్టుట్రస్టు వారికి టెండరు డాక్యుమెంట్ల ఖరీదు క్రింద డబ్బు చెల్లించే ముందుగా టెండరు డాక్యుమెంటు పొందుటకు తప్పనిసరిగా చీఫ్ ఇంజనీరు వారి అనుమతి పొందాలి అట్లు చేయనట్లయితే టెండరు డాక్యుమెంట్ల ఖరీదుకు, పోస్టలు చార్జీలకు చెల్లించిన మొత్తం ఎట్టి పరిస్థితిలోనూ వాపసు ఇవ్వబడదు

ప్రతి టెండరుదారు ఇ యం. డి ని నగదు రూపంలో ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరు విశాఖపట్నం పోర్టుట్రస్టుకు చెల్లించి రసీదు పొందిన లేదా ఫైనాన్షియల్ అడ్వయిజరు అండ్ చీఫ్అకౌంట్సు ఆఫీసరు విశాఖపట్నం పోర్టుట్రస్టు వారి పేర డిమాండు డ్రాఫ్టు విశాఖపట్నంలోని షెడ్యూలు బ్యాంకులో చెల్లించబడునట్లు తీసుకొని దాఖలు చేయాలి

టెండరుదారు ఇ యం డి ని ప్రత్యేకమైన కవరులో పెట్టి దానిని సీలు వేసిన కవరుకు పైన జతపరచి పంపాలి.

మొదట ఇ యం డి ఉన్న కవరు తెరవబడుతుంది ఇ యం డి లేకుండా ఉన్న టెండరు తెరవబడదు.

పై దానితో సంబంధం లేకుండా ఏటి కారణం తెలుపకుండానే ఏదారికైనా టెండరు పేపరు జారీ చేయకుండా ఉండు అధికారం చీఫ్ ఇంజనీర్ విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి కలదు

చీఫ్ ఇంజనీర్

మీ పంటలపై అధిక లాభాలు పొందండి...

అందుకే

ఏరీస్ ఎగ్రోమిన్

ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం-మీ పంట దిగుబడులను 20% లేక అంతకుమించిగానీ పెంపొందించుకోండి

- ఎగ్రోమిన్ ఆకులపై వాడేందుకు అనువైన భారతదేశపు మొట్టమొదటి ఛిలేటెడ్ పైరుమొక్కల పోషకాహారం.
- ఎగ్రోమిన్ నీటిలో కరుగుతుంది. ఇతర ఎగ్రో-కెమికల్స్‌కు అనుగుణ్యమైనది.
- ఎగ్రోమిన్ రసాయనిక ఎరువుల ఉపయోగాన్ని పెంపొందిస్తుంది.
- ఎగ్రోమిన్ పైరు నాణ్యతను, దిగుబడిని మెరుగుపరుస్తుంది.

అంకా వివరాలకు వ్రాయండి:
ఏరీస్ ఎగ్రో-వెట్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నం. 9417, బొంబాయి 400 093

Grant.42.TL

చేనేత వస్త్రాల శాలను సందర్శించండి

అగ్రి ఎక్స్‌పో 77

ప్రగతి మైదాన
లాల్ బహదూర్ శాస్త్రి మార్గ్,
(మధుర రోడ్), న్యూఢిల్లీ.

77 నవంబరు 13 నుండి డిసెంబరు 13 వరకు

నేషనల్ హాండ్‌లూమ్ ప్రోగ్రాం,
డెవలప్‌మెంట్ కమిషనర్ ఫర్ హాండ్‌లూమ్స్,
మినిస్ట్రీ ఆఫ్ కామర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.

davp 77/309

ముచ్చటయిన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ-4.
ఫోన్ నెం. 75302

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రింది పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో రిజిస్టరు చేయించుకున్న పి. డబ్ల్యు. డి. రైల్వే కాంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధి చెందిన సంస్థలనుండి కోరబడు చున్నవి.

పని పేరు	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలం
1	2	3	4	5
గోదావరిఖని, రామగుండంవద్ద సెక్టారు I/IIలో హైస్కూలు (ఒక వింగ్) పోర్టికోతో సహా నిర్మించుట	రు 1 48 000/	రు. 2 960/	రు. 20 /	పనిని అప్పగించిన తేది నుండి 6 నెలలు

1. టెండరు ఫారములు 5-12-77 న సాయంత్రం 4-00 గంటల వరకు అమ్మబడును
2. టెండర్లు 9-12-77 సాయంత్రం 3-00 గంటల వరకు స్వీకరించబడును
3. టెండర్లు 10-12-1977 ఉదయం 10.00 గంటలకు తెరువబడును.
4. టెండరు ఫారములు కావలసిన మొత్తాలు మరియు సమాచారం అడిషనల్ జనరల్ మేనేజరు ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పి. ఒ. బెల్లంపల్లి లేదా అడిషనల్ జనరల్ మేనేజర్. ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్. రామగుండం డివిజన్సు పి ఒ. గోదావరిఖని వారి కార్యాలయములలో నగదుగా పూర్తి మొత్తము చెల్లించి ఆఫీసు పని చేయు వేళలలో ఉదయం 9 00 గంటలనుండి సాయంత్రం 4 00 గంటల వరకు పొందవచ్చును.

ఎర్నెస్టుమనీ డిపాజిట్టను అడిషనల్ జనరల్ మేనేజరు బెల్లంపల్లి కాలరీస్ బెల్లంపల్లి వారి కార్యాలయంలో లేదా అడిషనల్ జనరల్ మేనేజరు రామగుండం డివిజన్సు, పి ఒ. గోదావరిఖని వారి కార్యాలయంలో నగదుగా గాని లేక బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్ రశీదును సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ వారి పేర ఎండార్సు చేసి డిపాజిట్ చేయాలి ఎర్నెస్టుమనీ రశీదులేక బ్యాంకు ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు టెండరుకు జతపరచి పంపాలి మరియు దానికి సంబంధించిన రిఫరెన్సు టెండరు ఉన్న కవరుపై వ్రాయాలి అట్లు చేయనట్లయితే టెండరు అంగీకరించబడదు పెండింగ్ బిల్సు, డిపాజిట్సు ఎర్నెస్టుమనీ క్రింద అనుకట్టమని వచ్చిన అభ్యర్థనలు అంగీకరించబడవు బ్యాంకు గ్యారంటీలు అంగీకరించబడవు

ఏ కారణము తెలుపకనే ఏ ఒక్క టెండరు నైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేదా ఏ టెండరు నైనా లేక అన్ని టెండర్లు నిరాకరించు అధికారము క్రింది సంతకం దారునికి కలదు

ఈ క్రిందివాటికి సంబంధించిన సమాచారం టెండరుకు జతపరచి పంపాలి

టెండరుదారు లిమిటెడ్ కంపెనీ, పబ్లిక్/ప్రైవేట్ భాగస్వామ్య సంస్థ అయినట్లయితే భాగస్వాముల పేర్లు,
బ్యాంకర్ల పేర్లు చిరునామాలు,
ఇన్‌కంటాక్సు శాశ్వత అక్కౌంటు.

కాంట్రాక్టర్లు 1970 కాంట్రాక్టు లేబర్ చట్టం రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ మరియు 1971 కంట్రాక్టు లేబర్ సెంట్రల్ రూల్సు రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ క్రింద కావలసిన లైసెన్సు పొంది ఉండాలి.

కండిషనల్ టెండర్లు అంగీకరించబడవు.

కొత్తగూడెం కాలరీస్
తేది 4 11 1977

ఫర్ జనరల్ మేనేజర్

92/Advt/77-78.


మ్యాజిక్ కార్పెట్
అత్యున్నత స్థాయికి చేరాలని ప్రతివారికి వుంటుంది. అందుకు అవకాశం కావాలి! అదే 'విజయ' గ్రూపు నేడే చేరండి!

సొమ్ముకు. మీ పేరున వైశ్యా బ్యాంకు ఫిక్సడ్ డిపాజిట్టు రసీదు పొందండి!

65·90% బోనస్ యిచ్చే 'విజయ' గ్రూపు పొదుపుకు చిహ్నం

అవును మీ సొమ్మును గరిష్ఠ బోనసుతో సహా పువ్వుల్లో పెట్టి తిరిగి చెల్లిస్తాము.

మా విజయ గ్రూప్‌లో చేరండి
విలువైన బహుమతులు పొందండి

అన్ని ప్రాంతములలో ఆకర్షణీయమైన కమీషను పద్ధతిపై ఏజెంట్లు కావలెను

వైశ్యాబ్యాంకువారి ఫిక్సెడ్ డిపాజిట్ రశీదు యిచ్చే ఏకైకసంస్థ
VIJAYAWADA SAVINGS PRIVATE LTD
విజయవాడ సేవింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రకాశంరోడ్డు, విజయవాడ-520002
ఫోన్ : 76572


నీయిష్టంవున్నప్పుడు కట్టుకొని.. నీకు యిష్టంలేనప్పుడు విడిచిపెట్టడానికి.. ఇది టెర్లిన్ చీర కాదు! కాపురం!
ఆడదంటే టెర్లిన్ చీరా అనుకున్నారా? తీసి పారేయడానికి!
కాదు! ఒంటిమీది చర్మం అని నిరూపిస్తాను!
సృజన కంబైన్స్
తొలిరేయి గడిచింది
నిర్మాత: M.గోపాలకృష్ణారెడ్డి దర్శకత్వం: K.S.రామిరెడ్డి B.Sc., D.C.,
కడుపుబ్బ నవ్వించే సంసారచిత్రం!
పూర్ణా రిలీజ్
NAVRANG

గడుసు పిల్లోడు గడుసు పిల్లోడు గడుసు పిల్లోడు
2 వ వారం
శ్రీరామకృష్ణా ఆర్ట్స్
నిర్మాత: ఎం.రామకృష్ణారెడ్డి
దర్శకత్వం: కె.బాపయ్య
తారకరామ నటేష్‌ఫిలింఎక్స్ఛేంజ్ శ్రీతారకరామ
THARAKARAM

రెండు బస్సులు ఢీ : 9 మంది మృతి

చండీఘర్ నవంబరు 19

పటిహింద్ తహశీల్‌లోని మధుపూరు గ్రామ సమీపంలో హర్యానా రోడ్‌వేస్ బస్సు, ప్రయివేటు బస్సు ఢీ కొన్న ఫలితంగా 9 మంది చనిపోయారు. మరో 15 మందికి గాయాలు తగిలాయి. వారిలో నలుగురు తీవ్రంగా గాయపడినట్లు అధికార సమాచారం వల్ల తెలుస్తున్నది.

డ్రైవర్లతోసహా నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారని, మరో 5 గురు నిన్న వివిధ ఆస్పత్రులలో మరణించారని పాటియాలా డిప్యూటీ కమిషనర్ శ్రీ యస్. యస్. దవారా సమాచార్‌కు తెలిపారు.

లూథియానానుండి వస్తున్న ప్రయివేటు బస్సు ఒక టక్కును దాటడానికి ప్రయత్నించినపుడు అంబాలా నుండి వస్తున్న హర్యానా రోడ్‌వేస్ బస్సును ఢీకొందని శ్రీ దవారా తెలిపారు.

హర్యానా జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి తొలగింపు

చండీఘర్, నవంబరు 18

హర్యానా మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ బర్తరఫ్ ఘటన కొత్త మలుపు తీసుకుంది. సమిష్టి బాధ్యత సూత్రాన్ని శ్రీమతి స్వరాజ్ ఉల్లంఘించారని హర్యానా జనతాపార్టీ అధ్యక్షురాలు శ్రీమతి చంద్రావతి ఆరోపిస్తూ ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ చర్యను సమర్థించడంతో ఈ కొత్త మలుపు తీసుకుంది.

క్రమశిక్షణా రహితంగా, అసభ్యంగా ప్రవర్తించినందుకు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ అయోధ్య ప్రసాద్ (యం. ఎల్. ఎ)ను కూడా శ్రీమతి చంద్రావతి పార్టీ నుండి తొలగించింది.

శ్రీమతి స్వరాజ్ బర్తరఫ్‌కు నిరసనగా శ్రీ ప్రసాద్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి నిన్న రాజీనామా చేశారు

శ్రీమతి చంద్రావతి హడావుడిగా పత్రికా గోష్టి ఏర్పాటు చేసి లిఖిత పూర్వక ప్రకటనను పంపిణీ చేశారు. తాను రేపు ఉదయం న్యూఢిల్లీ బయలుదేరుతున్నానని ఆమె తెలిపారు.

లారీ ప్రమాదంలో ముగ్గురు మృతి

చింతూరు నవంబరు 19

భద్రాచలం సమీపాన ఎదురాళ్ళపల్లి గ్రామంలో జరిగిన లారీ నెం ఎ పి హెచ్ 2550 ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. మరో నలుగురు గాయపడగా చింతూరు ఆసుపత్రిలో చేర్పించారు.

DOOSRI SITA
EASTMANCOLOR
త్వరలో!
జయబాధురి నటించిన
గుల్జార్ రచన!
దూసరీ సీత
[illegible] కలర్
సంగీతం R.D.బర్మన్
DEVI
శ్రీతిరుమల ఫిల్మ్స్


మురళీమోహన్‌ను పెళ్ళి చేసుకున్న అందాలరాశి
జయసుధ...
అల్లురామలింగయ్య కళ్ళలో చిక్కిన చిన్నది
జయసుధ
మోహన్‌బాబు రౌడీవేషాలకు బెదిరింది
జయసుధ
చంద్రమోహన్ రచనలతెన్నే చదివింది
జయసుధ
రాజబాబు జోకులకు నవ్వే సోదరి
జయసుధ
రమాప్రభ అనుమానానికి గురైన అబల
జయసుధ
అర్ధాంగి పదానికి అర్థం చెప్పిన స్త్రీ
జయసుధ
అందరి మన్ననలు పొందిన అర్ధాంగి
జయసుధ
ఇంతకీ ఆమె....
జయసుధ
కాదు!
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అర్ధాంగి
నిర్మాత: ఎ.వి.సుబ్బారావు
దర్శకత్వం: ఎ.మోహన్‌గాంధీ

టెక్స్‌మో మోటార్ · పంపుసెట్లు మోనోబ్లాక్ సెట్లు
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్
కోయంబత్తూరు 641029
VSK.TI.851 TL.

సేల్సు బ్రాంచీలు : ★ పార్కు రోడ్, విజయవాడ-520 001,
★ 4-3-129, హిల్‌స్ట్రీట్, సికింద్రాబాదు 500 003,
★ ప్రకాశం హైరోడ్, చిత్తూరు-517 001.

మీ పిల్లలకు అవసరం పుష్టికరమైన ఆహారం మీ పైర్లకు అవసరం విజయ్

పిల్లల్లాగానే మీ పైర్లుకూడా ఆరోగ్యంగా పెరగాలంటే సరియైన పోషణ అవసరం. అందుకే నత్రజని, భాస్వరం, పొటాష్‌లను తగిన మోతాదులో పంటలకు వేయవలసి వుంటుంది.

భాస్వరం ఎక్కువగా అవసరమైన పైర్లకు, భాస్వరలోపంవున్న భూములకు మంచి ఎరువు విజయ్ 14.28.14.

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాలకు వేరుశెనక్కి విజయ్ 14.28.14 సాటిలేని ఎరువు.

నాణ్యమైన, నమ్మకమైన విజయ్ ఎరువులు ఆసియాలో పెద్దది, అధునాతనమైన వాటిలో ఒకటైన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో తయారవుతున్నాయి.

విజయ్ ఎరువులగురించి పూర్తి వివరాలకు ఈ క్రిందివారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028
VIJAY MADRAS FERTILIZERS